ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు ఎన్నో వచ్చాయి
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 • సంచిక 311

రోమవారం 17-2-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు

మహేంద్రా దర్బార్ బత్తి
MAHENDRA CURBAR BATHI
ESTD 1945
महेंद्रा दर्बार बत्ती
INDRA PERFUMERY WORKS
P.B. NO. 23. KOLAR (MYSORE STATE)

కాశ్మీర్ సమస్య పైతీర్మానానికిమండలిలో అన్నిరాజ్యాలవైముఖ్యం

సమష్టి అభిప్రాయ ప్రకటనలోనైనా పాతతీర్మానాల ప్రస్తక్తికి పాకిస్తాన్ ఒత్తిడి

భారతవాదానికి విరుద్ధంగా మండలి అధ్యక్షుని ప్రసంగం: 17-వ తేదీకి సమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), ఫిబ్రవరి 16:

కాశ్మీర్ సమస్యపై కొత్తగా తీర్మానం ప్రతిపాదించడానికి భద్రతామండలిలో ఏ సభ్యత్వరాజ్యమూ సుముఖంగా లేదని, అంతేకాక పాకిస్తాన్ తయారుచేసిన ముసాయిదా తీర్మానాన్నికూడా ప్రతిపాదించడానికి ఏ దేశము ఇష్టపడడం లేదని తేలిపోయింది.

తీర్మానమేదీ వచ్చే అవకాశం లేకపోయినట్లయితే భద్రతామండలి సమష్టి అభిప్రాయ ప్రకటనలోనైనా ఏదో ఒకరకంగా వెనుకటి తీర్మానాల ప్రస్తక్తి వుండేటట్లుచేసేందుకు పాకిస్తాన్ ఆయారాజ్యాల ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నది.

భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ బెర్నార్డెస్ బ్రెజిల్ ప్రతినిధి మోదాలో నిన్న మండలిలో ప్రసంగిస్తూ కాశ్మీర్ సమస్య పరిష్కారంలో స్వయంనిర్ణయాధికారహక్కును సమర్థించారు.

భద్రతా మండలి నిన్న కొద్దిసేపు సమావేశంజరిపి సోమవారంవాటికి వాయిదాపడింది.

పాకిస్తాన్ ప్రభుత్వంనుంచి విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ భుట్టో ఆదేశాలు పొందడానికి గాను సభ వాయిదాపడినా ఏదో ఒక ముసాయిదా తీర్మానం ప్రతిపాదించడేందుకు మండలిలోని రాజ్యాలన్నీ పాకిస్తాన్, దాని మిత్రులు ఒత్తిడి చేసేదానికి లేదా సమిష్టి అభిప్రాయం తెస్తడి కావడానికి ఎత్తుగడగా సభ వాయిదా తీర్మానమంటున్నారు

సమష్టి అభిప్రాయం కనుక వల్లడి అయితే మండలి పూర్వపు తీర్మానాల ఆధారంగా భారత్ పాకిస్తాన్‌లు చర్చలుజరపడం భద్రతా మండలి ఆశయమనే వ్యాఖ్య, ముమ్మందు చెయ్యవచ్చును కదా అని పాకిస్తాన్ ఆశపడుతున్నది.

ఏదో ఒక తీర్మానం ప్రతిపాదించే ఉద్దేశం ఏ సభ్యరాజ్యానికీ లేదు పాకిస్తాన్ అందించే తీర్మానం తీసుకొని ప్రతిపాదించే ఆలోచనైనా ఎవ్వరికీ లేదని తెలుస్తున్నది.

భద్రతామండలి ఈవరకు ఆమోదించివున్న తీర్మానాల ప్రాతిపదికగా,భారత్, పాకిస్తాన్‌లు చర్చలుజరపాలనేది సమష్టిఅభిప్రాయమయ్యేందుకు పాకిస్తాన్ నానాతిప్పలు పడుతున్నది.

భారత్ వైఖరి

శాంతికి పరిస్థితులు మెరుగు పడేందుకు, ఆమీద ముఖామఖి చర్యలకు మండలి "సమష్టి అభిప్రాయం" పేరిట విజ్ఞప్తిచేస్తే అందుకు అంగీకరించగలమని పాత తీర్మానాలను, చర్చలకు సంప్రతింపులకు ముడిపెట్టాగా అంటే సహేతర అంగీకరించేదిలేదని భారత్ స్పష్టం చేసి వున్నది

వాయిదాకు చాగ్లా విముఖత

మండలి అధ్యక్షుడు శ్రీ బెర్నార్డెస్ (బ్రాజిల్) సభను సోమవారం ఉదయం వరకు వాయిదా వేయాలని సూచించగా భారతప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ ఎమ్. సి. చాగ్లా ఎదుట సూచించారు. ఇక్కడ కప్పుటికే పక్షంరోజులు గడచిపోయాయన్నారు. రోజులు గడిచికొద్దీ సమస్యలు మరింత జటిలమై పోతున్నారు. పార్లమెంటు సమావేశం జరుగుతున్నది రాజధాని న్యూఢిల్లీకి తిరిగి వెళ్ళాలని, అందువల్ల సాయంకాలంవరకు వాయిదాపడితే చాలునని సూచించారు.

ఇందుకు భుట్టో అభ్యంతరం చెప్పకపోతే ఆ రోజంతా పరుగులున్నాయనీ, అయినా కాశ్మీర్ లాంటి ప్రధానమైన సమస్యకు తక్కువదన్నీ ఆపి దీనిసంగతి చూసుకోవాలని చెప్పారు.

పాక్‌వైపు బ్రాజిల్ మొగ్గు

ఇంతకుముందు బ్రాజిల్ తరఫున శ్రీ బెర్నార్డెజ్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్‌లమధ్య తిరిగి సుహృద్భావ సంప్రతింపులు జరిగేందుకు తగు వాతావరణం కల్పించడం అవసరమన్నారు.

మండలి తోడ్పడేసిన తీర్మానాలను, స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని బ్రాజిల్ బలపరుస్తుందని అన్నారు. అయితే కాశ్మీర్‌లో ప్లెబిస్సైట్ జరపడంవల్ల భారత్‌లో రాగల పరిణామాలపై తానేమీ చెప్పజాలనన్నారు. ప్రజాభిప్రాయం గౌరవించబడకుండా ఏరాజీ కుదిరినా అది చిరకాలంవుండజాలదనే సూక్తి ఒకటి వున్నదంటు

ఈ రోజుకి ప్రసంగం భారత్‌కు అనుకూలమా కాదా, పాకిస్తాన్‌కుమై నడిచినా చెప్పడానికి ఏమాత్రం వీలుపడదు

కాశ్మీర్ సమస్య నడిచిన మొదటిరోజుల్లో పరిస్థితి వేరు, గత 18 సంవత్సరాల పరిణామాలు ప్రపంచాన్నేమి, విపరీతాన్ని శాంతియుతంగా పరిష్కరించాలని భారత్, పాకిస్తాన్‌లతోసహా నిఖిల ప్రపంచం కోరుతున్నందువల్లనేమి మండలి సభ్యులు సరికొత్త దృక్పథం అనుసరించడం అవసరమని శ్రీ బెర్నార్డెజ్ అన్నారు.

సంప్రతింపులు, మధ్యవర్తిత్వం, పరిష్కర్తృత్వంవంటి పద్ధతులు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడం బ్రాజిల్ సంప్రదాయమై వున్నదంటూ కాశ్మీర్ విషయంలో మాన్పడలు చెయ్యడానికేకాక పైమార్గాలలో ప్రోత్సహించేందుకు సయితం బ్రాజిల్ సిద్ధంగా వున్నదన్నారు.

కాశ్మీర్‌లో స్వయంనిర్ణయాధికార సూత్రం అమలు ప్రపంచ శాంతిస్థాపనకు కీలకమనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ప్లెబిస్సైట్‌వల్ల ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్తవి ఉత్పన్నం కాగలవన్న వాదనకూడా బ్రాజిల్ గమనించిందన్నారు.

భద్రతామండలి లోగడ చేసిన తీర్మానాలను ఉభయదేశాలు పాటించాలని, తమంత తాముగా ఎట్టిచర్యలకు దిగరాదని, అప్పుడే ఒకరిపట్ల మరొకరికి విశ్వాసం వుండగలదని చెప్పారు. చర్చలు తిరిగి ప్రారంభం కావడానికి మండలి ఏ చర్య తీసుకొన్నా అందులో బ్రాజిల్ పాల్గొనగలదన్నారు.

మండలి సమావేశాన్ని రోజులకు రోజులు వాయిదా వేయరాదని శ్రీ చాగ్లా కోరినప్పుడు కాశ్మీర్ విషయంలో నిర్దిష్ట చెయ్యదలచితే ఇప్పుడే చెయ్యాలన్నారు. చివరకు సోమవారం వరకు సభ వాయిదాకు శ్రీ చాగ్లా అభ్యంతరం చెప్పలేదు.

చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై పాకిస్తాన్ పర్యటనసమయానికి భుట్టో అచ్చటకు వెళ్ళగలరనుకొంటున్నారు.

ఫ్రెంచి ప్రతినిధి సూచన

సరియైన మార్గంలో సంప్రతింపులు జరిగేందుకు అనుకూల వాతావరణాన్ని, ప్రతిపదికను కనుగొనడానికి మాత్రమే భద్రతా మండలి ప్రయత్నించాలని ఫ్రాన్సు అభిప్రాయపడుతున్నట్లు శ్రీ సేడా వక్కాణించారు.

సంప్రతింపుల పునఃప్రారంభానికి సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించినప్పుడే రాజకీయ పరిష్కారం పుట్టుకొస్తుందన్నారు ఉభయదేశాల నాయకులైన ప్రధానులు, ప్రజాభీష్టము, సమిత లోగడచేసిన నిర్ణయాలు దృష్టిలో పెట్టుకొని పరిష్కారమార్గం అన్వేషించ తగునన్నారు

భారత్, పాకిస్తాన్‌లమధ్య యుద్ధమే సంభవిస్తే, ఉభయదేశాలూ దెబ్బతిని ప్రపంచ

(2 వ పేజీ చూడుడు)

అమెరికన్ సూపర్ జెట్ విమానాలు భారత్‌కు ఇచ్చే సూచనలు శూన్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: భారతదేశానికి తగినన్ని సూపర్‌జెట్ విమానాలను అమెరికా ప్రభుత్వం సమకూర్చేసే సూచనలేవీ ఇప్పటికిగా కన్పించడంలేదు.

బహుశః ఈ విమానాలను అమెరికా ఇవ్వకపోవచ్చునని కొందరు పరిశీలకులు విశ్వసిస్తున్నారు

భారత ప్రభుత్వం పంపిన సైనికసామగ్రి జాబితా విషయం ఇంకా అమెరికా బ్రిటన్లు పరిశీలిస్తూనే ఉన్నాయి.

భారత్‌లోని 17 పెక్సైల్ మిల్లులకు రు 10 కోట్ల విలువచేసే ఆధునిక యంత్రాలను సప్లయిచేసేందుకు తుదుర్చుకున్న ఒప్పందంలో "ప్లాట్ బ్రదర్స్ (సేల్స్) లిమిటెడ్" (ఇంగ్లండ్) మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఇ. జె. కర్‌పూట్ (కుడినుంచి రెండవవారు) భారత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ డైరెక్టరు కె. పి. యు. మీనన్ సంతకాలు చేశారు. ఈ నెల 7 న న్యూఢిల్లీలో ఈ సంతకాలు జరిగాయి.

కాంబోడియా తాటస్థ్యం

పాశ్చాత్య రాజ్యాలకు సిహనౌక్ హెచ్చరిక

నాంపెన్, ఫిబ్రవరి 15: కాంబోడియా తాటస్థ్యాన్ని నిల్పడానికి మే నెలాఖరులోగా అంతర్జాతీయ సమావేశం జరుగకపోతే, తాము హనోయ్, పెకింగ్‌లతో సైనికరక్షణఒప్పందం కుదుర్చుకుని, అమెరికాలోనూ, తదితర రాజ్యాలలోనూ దౌత్యసంబంధాలు విచ్ఛిన్నం చేసుకోగలమని కాంబోడియా అధినేత శ్రీ నరోదంసిహనౌక్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

"అలాంటి ఒప్పందంమీదనే కనుక సంతకాలు జరిగితే, మే మునెంటనే ఉత్తర విజయత్నాంప్రభుత్వంతో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొని, దానివే వియత్నాం కంతటికి ప్రభుత్వంగా గుర్తిస్తాం" అని కూడా ఆయన అన్నారు.

అణ్వస్త్ర రహితమండలం

కొలంబో, ఫిబ్రవరి 15 : హిందూ మహాసముద్ర ప్రాంతంలో అణ్వస్త్రరహిత మండలం ఏర్పాటుకై సింహళం కృషి చేయగలదని నేడు ఇక్కడ వెలువడిన పత్రికాప్రకటనలు తెల్పుతున్నాయి.

సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే ఇటీవల చేసిన విదేశాంగ విధాన ప్రకటనకు అట్టి మండలం సృష్టించటం అనుగుణమేనని కూడా ఈ ప్రకటనలు వివరించాయి.

సైప్రస్‌సమస్య భద్రతా మండలికి నివేదన

బ్రిటన్ చర్యకు అమెరికా మద్దతు: సంఘర్షణల విరమణకు థాంట్ విజ్ఞప్తి

సమితికార్యాలయం, ఫిబ్రవరి 16 :

సైప్రస్ ప్రతిష్టంబనను పరిష్కరించటంలో తగుచర్యలు తీసుకోవడానికిగాను భద్రతామండలి 'శీఘ్రంగా సమావేశం' కావాలని బ్రిటన్ కోరింది.

మండలి సమావేశం యీ రాత్రి జరగాలని సైప్రస్ ప్రతినిధి శ్రీ జెనాన్ రాసిడెస్ కూడా అభ్యర్థించారు. సైప్రస్ సమస్యను భద్రతామండలికి తీసుకుపోవటంలో బ్రిటన్ చర్యను అమెరికా 'పూర్తిగా బలపరుస్తున్నట్లు' విదేశాంగశాఖ ప్రతినిధి వాషింగ్టన్‌లో రాత్రి ఒకప్రకటన చేశారు.

ఇదిలా వుండగా సమితి కార్యదర్శి ఉథాంట్, గ్రీక్, టర్కిష్ సైప్రియట్ ప్రభుత్వాలకు రాత్రి ఒక టేబుల్ పంపుతూ పరిస్థితి మరింత అధ్వాన్నంకాగల చర్యలకు వేటికీ పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

వచ్చే 24 గంటల్లోను పరిస్థితి యింకా క్షీణిస్తే భద్రతామండలి సోమవారంనాడు సమావేశం కావచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచించారు.

ఈ అంశాన్ని మండలికి సమర్పించాలే ఈ నిర్ణయం, అమెరికాతో సంప్రతించి, వారి సమ్మతిపొందిన తరువాతనే జరిగినట్లు ఒక రన్నారు.

సైప్రస్ సమస్యను మండలిలో మళ్లీ కొత్తగా ప్రవేశపెట్టటానికి ఉభయులు ఇప్పటివరకు విముఖులుగానే వుంటూవచ్చారు. కామన్వెల్తును 'అట్లాంటిక్ మండలికి కుటుంబ వ్యవహారంలాంటి దా లంశాన్ని మండలికి తెస్తే దవ్వ లచవాదాన్ని ఇందులో చొప్పిస్తుందని వారి భయం.

మండలి వర్యులలో సంప్రతింపులు జరిపిన మీదట అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్‌స్టీవెన్‌సన్ మాట్లాడుతూ తాము సోమవారం మధ్యాహ్నం సమావేశం అవుతామని తెలిపారు.

'థాంట్ మధ్యవర్తిత్వం కోరలేదు' గ్రీక్ ప్రతినిధి ప్రకటన

సైప్రస్ పరిస్థితిని పరిష్కరించటంలో తోడ్పడటానికి తన 'పలుకుబడి'ని వినియోగించవలసిందిగా ఉథాంట్‌ను గ్రీక్ కోరి వుండలేదని సమితిలోని గ్రీక్ ప్రతినిధి శ్రీ డిమిట్రియోస్ పెల్లడించారు.

బ్రిటిష్ సైనిక కుటుంబాల తరలింపు

నికోషియా, ఫిబ్రవరి 16. బ్రిటిష్ సైనికులు, సివిలియన్ సిబ్బందితాలూకు దాదాపు 1200 మంది స్త్రీలు, పిల్లలు, నిర్జీత గడువుకంటె ముందుగానే సైప్రస్‌నుంచి స్వదేశానికి తరలింపబడనున్నట్లు సమష్టి శాంతి సైనికప్రతినిధిబృందం తెలియజేశారు

టర్కిష్ రవాణా నౌకలు

బుకారా, ఫిబ్రవరి 14 . నౌకానిర్వాసులు జరిపే నిమిత్తం, నిన్న ఇస్కందరన్‌నుంచి బయలుదేరివెళ్లిన టర్కిష్‌ఓడలు, సైనిక రవాణా నౌకలు నేడు ఇస్కెండరన్‌కు తిరిగి వచ్చాయి.

వదంతి బలాన్ను పోడలనుంచి దింపే నాటి వాటి స్థానాలకు పంపటం జరిగిందని టర్కీ నౌకాబలాధిపతి లడ్మిరల్ నెకెడెట్ ఉంగన్ తెలిపారు.

మెకారియోస్ ప్రసంగం

నికోషియా, ఫిబ్ర 16: సైప్రస్ అధ్యక్షుడు అర్చిబిషప్ మెకారియోస్ నేటిసాయంత్రం 5-30 (జి.ఎం.టి)కి (భారత కాలమానం అదివారం మధ్యాహ్నం 1-00) రేడియో ద్వారా ప్రసంగం చేస్తారు.

విదేశాంగమంత్రి శ్రీ సైరోస్ కిప్రియనూ నేడు ప్రతినిధులసభ అధ్యక్షుడు భద్రతా మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తంగా ఉదయం న్యూయార్కుకు బయలుదేరబోయేముందు విలేకరులతో మాట్లాడుతూ మండలి తమ తీర్మానాన్ని లమోదించే సమయంలో భద్రతామండలి అసమాయిక క్రింద అంతర్జాతీయ సైనికదళాన్ని వ్యవస్థీకరించి దానికి దారి తీసినట్లవుతుందన్నారు.

సింహళ రేవులలో చైనాకు వసతులు

కొలంబోకు పెకింగ్ నిపుణుల రాక

కొలంబో, ఫిబ్రవరి 16 : ఆఫ్రికా, ఐరోపారేవులకు తమ సరుకులు చేరవేసేందుకు, అక్కడనుంచి సరుకులు తెచ్చుకునేందుకుగాను వాటిని తిరిగి ఓడలమీద ఎక్కించే కేంద్రాలుగా సింహళం రేవులను-కొలంబో, ట్రింకోమలీ, గాలీ-వినియోగించుకొనడానికిగల అవకాశాలను చైనా పరిశీలిస్తున్నదని "టైమ్సు ఆఫ్ సిలన్" పత్రిక నేడు తెల్పింది.

గత జులైమాసంలో కుదిరిన సింహళ-చైనా నౌకాయాన ఒప్పందంప్రకారం ఇతర ఏర్పాట్లతోపాటు ఉభయదేశాల రేవులలో పోడలకు సరుకు ఎత్తించే సదుపాయాలు కల్పించుకునే అవకాశం ఉన్నదని ఈపత్రిక పేర్కొన్నది.

కొలంబో, గాలీ, ట్రింకోమలీ రేవులలో పరిస్థితులను పరిశీలించేందుకు ఈనెల ప్రారంభంలో పెకింగ్‌నుంచి నిపుణుల బృందం ఇక్కడకు వచ్చింది. స్పెషల్ హోదాలో వచ్చిన ఈ బృందం ప్రభుత్వాధికారులతోనూ రేవు అధికారులతోనూ సమాలోచనలు జరిపింది.

సింహళ రక్షణ, విదేశీవ్యవహారాలశాఖ ఈనెల ప్రారంభంలో ఒక ప్రకటనచేస్తూ, కొలంబో, గాలీ, లేదా ట్రింకోమలీ రేవులను పరిశీలించేందుకు నిపుణులబృందాన్ని పంపడానికి అనుమతించడమేదిగా చైనా ప్రభుత్వంనుంచి అధికారికత్యా ఎట్టి అభ్యర్థనరాలేదని తెల్పింది.

కొలంబోలో అంతర్జాతీయ నౌకాకేంద్రాన్ని ఒకటి చైనా త్వరలో ఏర్పాటు చేయనున్నదనీ స్థానికప్రజల ఒకటి ప్రచురించినవార్త యదార్థంకాదని చైనా రాయబారి కార్యాలయం తెల్పిందనికూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

దక్షిణఆసియా, ఆఫ్రికా, పసిఫిక్ రాజ్యాలతో తన వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకునేందుకు పెకింగ్ చేస్తున్న కృషిలో సింహళరేవులను వినియోగించుకునే ఆలోచన ఒక భాగమని సర్వత్రకంగాలు భావిస్తున్నట్లు సిలన్ టైమ్సు నేడు తెలియచేసింది.

కంకిపాడు నియోజక వర్గంలో పోలింగ్

60% వరకూ ఓట్లు పడిన సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 16 : కంకిపాడు శాసనసభ నియోజకవర్గంలోని 36 గ్రామాలలోను పోలింగ్ మరుకుగా సాగకపోయినప్పటికీ బాగా జరిగింది. 50-60 శాతం వోట్లు పోలవుతాయని భావించబడినది.

రేపు ఇక్కడ వోట్ల లెక్కింపు జరుగుతుంది. పోలింగ్ తీరుతుబట్టిచూస్తే ఎవరు గెల్చేది ఊహించడము కష్టము. కాని, తమలోని విభేధాల ప్రభావము పోలింగ్‌లో లేకపోతే కాంగ్రెసు అభ్యర్థి గెలవవచ్చని కొందరు కాంగ్రెసు వారులు అంటున్నారు. తమ విభేధాల ప్రభావము పోలింగ్‌లోకూడావుంటే కమ్యూనిస్టు అభ్యర్థి మంచి మెజారిటీలో కూడ గెలవచ్చనికూడా నీరు అంగీకరిస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఈ నియోజక వర్గమునుండి జరుగుతున్న ఈ ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని రత్నస్వామి, స్వతంత్ర అభ్యర్థి శ్రీ లక్ష్మీ దారాయణ. అయితే ప్రధానంగా జరుగుతున్న పోటీ కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్యనే. కాన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులూకు ఎన్నిక కార్యాలయాలే కన్పించలేదు.

గ్రామోదర్గంలోని అన్నిగ్రామాలలోను ఉదయం పోలింగ్ మందకొడిగానే జరిగింది. కంకిపాడు, పొరని పెనమలూరు, తోట్లవల్లూరు, ఈడుపుగల్లులో సహా పెద్ద గ్రామాలలో పోలింగ్ అంతకుముందుకంటే పోయినప్పటికీ బాగానే జరిగింది.

ఈ గ్రామాలలో స్త్రీలుకూడా పెద్ద సంఖ్యలో నిలిచి ఓటుచేశారు. తక్కిన గ్రామాలలో 10 గంటల తరువాత పోలింగ్ బాగా జరిగినది. మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నది.

విజయవాడనుండి వెళ్ళిన కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు చాలామంది చాలా ఓటింగ్ కేంద్రాలవద్ద కనుపించారు. కంకిపాడులో దాదాపు నూరేండ్లనాటివయస్సుగల ఒక వృద్ధురాలు స్త్రీలాంటర్లతో సహాయంతో వోటింగ్ కేంద్రానికి వోటు వేయడానికి వచ్చింది. తోట్లవల్లూరులో కాంగ్రెసు వలంటీర్లు ఒక దుర్బలుడ్డి ఏ వోటు లేకుండా పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చారు.

కంకిపాడు నియోజకవర్గంలో మొత్తం వోటర్ల సంఖ్య 60 వేలు. కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల నాయకులు అన్నికేంద్రాలలోను తమ ప్రచారాన్ని కేంద్రీకరిస్తున్నారు.

కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు ఆసిస్టెంట్ సూపరింటెండెంటు పోలీసు బృందాలతో అన్నికేంద్రాలు తిరుగుతున్నారు.

నిరాయుధీకరణకు సర్వవిధాలా కృషి

పారిస్, ఫిబ్రవరి 15 అణ్వస్త్రపరీక్షల పరిమితినిషేధంపై మాస్కోలో కుదిరిన ఒప్పందంప్రకారం సంపూర్ణ నిరాయుధీకరణ సాధించడానికి సర్వవిధాలా తోడ్పడగలమంటూ సమితి సాంస్కృతిక శాస్త్రీయ సైనికసంస్థలోని ఆసియా రాజ్యాలు ఒక తీర్మానం లమోదించాయి.

ఈ తీర్మానాన్ని జపాన్, నెదర్లాండ్స్, బెల్జియం, మంగోలియా, రష్యా, బ్రిటన్ అమెరికా, భారతదేశాలు ప్రతిపాదించాయి.

గ్రామోద్యోగుల సమస్యా పరిష్కారానికి ప్రత్యేకమండలి

సిబ్బంది మండలుల సమానాలో ఏర్పాటు : ప్రభుత్వం హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16:

ప్రభుత్వ ఉద్యోగులకిమిత్తము ఏర్పాటుచేసిన సిబ్బందిమండలుల పద్ధతిలో గ్రామోద్యోగులకు సంబంధించిన సాధారణసమస్యల పరిశీలనకు ఏర్పాటుచేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హామీ ఇచ్చింది. రివిన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా కలెక్టరుతోకూడిన ఈ మండలి ఆరు నెలల కొకసారి లేదా సంవత్సరానికి మూడుసార్లు స్థానిక గ్రామోద్యోగసంఘం ప్రతినిధులతో కూర్చొని సాధారణ స్వభావము కలిగిన సమస్యలనువిచారించిపరిష్కరిస్తారు.

గ్రామోద్యోగులసమ్మె సందర్భమున ప్రభుత్వము ఈ క్రింది పత్రికాప్రకటన చేసింది: "వంతపాలంవస్తు హక్కును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు లనంతరము గ్రామోద్యోగవస్తు సరూపమునకు, దస్తావేజు వ్రాతగాండ్ర జారీచే డిక్రీలను వివాగ్రామమునకు మించి హెచ్చించుటకు, వెంటనే ఎయోగ్యతగల దినభత్యాలు చెల్లించుటకు వీలుగా తగాదాలర్థిపట్ల శాశ్వత అధ్యాన్నుసు హెచ్చించుటకు స్వాధీనము చేసికొని జమీందారీలోని గ్రామోద్యోగులకు తాత్కాలిక అలవెన్సు చెల్లింపు మొదలైన సమస్యలుగూర్చి శ్రీ బి. శ్రీరామమూర్తి, శ్రీ కృష్ణంరాజు లహదూర్ నాయకత్వమున ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగులసంఘం ప్రతినిధుల విన్నపమును ఓపికగా విని ప్రభుత్వమువారిని సానుభూతితో పరిశీలించగలదని హామీ ఇచ్చివున్నారు.

"అయితే అనేక ఇతర ఇబ్బందులు వస్తున్నందువల్ల సంప్రదించినవి లిఖితద్వారా పరిష్కారం అవకాశాలున్న చోటుగా వున్నాయి. అయినా జీతాలు ఏగ్రేడులనుండి మినహాయించబడిన జల్మానాలకు సంబలపరిచి అప్పీలు చేసుకునే అవకాశములేదని విన్నయించబడింది. ప్రభుత్వ ఉద్యోగుల సమిత్తము ఏర్పాటుఅయిన డిపార్టుమెంటల్ స్టాఫ్ కౌన్సిల్స్ సమానాలో ఒక సిద్ధతిని ఏర్పాటుచేస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చింది. స్థానిక అథ్. డి. వీ లేదా కలెక్టరు ఉరుతెలలు రు ఒకసారి లేదా సంవత్సరానికి మూడుసార్లు స్థానిక గ్రామోద్యోగులసంఘం ప్రతినిధులతో కూర్చొని గ్రామోద్యోగులకు సంబంధించిన సాధారణసమస్యలను విచారించి పరిష్కరిస్తారు.

ఇటీవల సంవత్సరాలలోపల తలచు పమ్మె చేయడము లేదా సమ్మెచేస్తానని బెదిరించుచున్నందుకు ప్రభుత్వము గ్రామోద్యోగుల సంఘాన్ని హెచ్చరించింది. 'న్యాయమైన కోర్కెలను పరిశీలించడానికి సిద్ధముగా వున్నప్పటికీ ఇకముందు ఇల్లాంటి బెదిరింపులను ప్రభుత్వము సహించదని సంఘానికి తెలియజేశారు అయినప్పటికీ ఆందోళనను విరమించి సమస్యకు సంతృప్తిని పెంచడంని వారిని సూచించారు కొన్ని చోటుకోటిసింగా కలెక్టరుకు వుత్తర్వులు వెళ్ళాయి."

[సమ్మె విరమణ - 3-వ పేజీ]

సింహళ రేవులలో చైనాకు వసతులు

కొలంబోకు పెకింగ్ నిపుణుల రాక

కొలంబో, ఫిబ్రవరి 16 : ఆఫ్రికా, ఐరోపారేవులకు తమ సరుకులు చేరవేసేందుకు, అక్కడనుంచి సరుకులు తెచ్చుకునేందుకుగాను వాటిని తిరిగి ఓడలమీద ఎక్కించే కేంద్రాలుగా సింహళం రేవులను-కొలంబో, ట్రింకోమలీ, గాలీ-వినియోగించుకొనడానికిగల అవకాశాలను చైనా పరిశీలిస్తున్నదని "టైమ్సు ఆఫ్ సిలన్" పత్రిక నేడు తెల్పింది.

గత జులైమాసంలో కుదిరిన సింహళ-చైనా నౌకాయాన ఒప్పందంప్రకారం ఇతర ఏర్పాట్లతోపాటు ఉభయదేశాల రేవులలో పోడలకు సరుకు ఎత్తించే సదుపాయాలు కల్పించుకునే అవకాశం ఉన్నదని ఈపత్రిక సేర్కొన్నది.

కొలంబో, గాలీ, ట్రింకోమలీ రేవులలో పరిస్థితులను పరిశీలించేందుకు ఈనెల ప్రారంభంలో పెకింగ్‌నుంచి నిపుణుల బృందం ఇక్కడకు వచ్చింది. స్పెషల్ హోదాలో వచ్చిన ఈ బృందం ప్రభుత్వాధికారులతోనూ రేవు అధికారులతోనూ సమాలోచనలు జరిపింది.

సింహళ రక్షణ, విదేశీవ్యవహారాలశాఖ ఈనెల ప్రారంభంలో ఒక ప్రకటనచేస్తూ, కొలంబో, గాలీ, లేదా ట్రింకోమలీ రేవులను పరిశీలించేందుకు నిపుణులబృందాన్ని పంపడానికి అనుమతించడమేదిగా చైనా ప్రభుత్వంనుంచి అధికారికత్యా ఎట్టి అభ్యర్థనరాలేదని తెల్పింది.

కొలంబోలో అంతర్జాతీయ నౌకాకేంద్రాన్ని ఒకటి చైనా త్వరలో ఏర్పాటు చేయనున్నదనీ స్థానికప్రజల ఒకటి ప్రచురించినవార్త యదార్థంకాదని చైనా రాయబారి కార్యాలయం తెల్పిందనికూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

దక్షిణఆసియా, ఆఫ్రికా, పసిఫిక్ రాజ్యాలతో తన వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకునేందుకు పెకింగ్ చేస్తున్న కృషిలో సింహళరేవులను వినియోగించుకునే ఆలోచన ఒక భాగమని సర్వత్రకంగాలు భావిస్తున్నట్లు సిలన్ టైమ్సు నేడు తెలియచేసింది.

8 వికెట్లకు 559 పరుగులు

ఇంగ్లండు ఇన్నింగ్స్ పూర్తి

కాన్పూర్, ఫిబ్రవరి 16: ఇంగ్లండు భారత్‌తో జరుపుతున్న టెస్టుమ్యాచ్ పోటీలో నేడు 8 వికెట్ల నష్టానికి 559 పరుగులు గావించి డిక్లేర్ చేశారు.

ఇంజనీర్లు
దేశ సేవ చేయడానికి ఇదిగో మీకొక మంచి తరుణం! ఆకర్షణీయమైన షరతులతో మన సైనిక శాఖ మీకు టెక్నికల్ ఆర్మ్స్ మరియు సర్వీసెస్‌లో కమిషన్ ఇవ్వడానికి సిద్ధంగా వుంది.
ఇంటర్వ్యూలకు డైరెక్టర్ ఆఫ్ రిక్రూటింగ్, ఎడ్జాటెంట్ జనరల్స్ బ్రాంచ్, ఆర్మీ హెడ్ క్వార్టర్స్, న్యూ ఢిల్లీ- 11 నుండి పొందవచ్చును.

* వర్గ ప్రకటనలు *

బ్రిహమతి సామగ్రి—అనేకరకాలు ప్రదర్శించి యున్నారు. Basheer's Novelty Palace, 112, Devaraja Mudali Street, Madras-3.

ప్రకటన

పిఠాపురం మునిసిపాలిటీ, పిఠాపురం

1964-65 సంవత్సరానికి పిఠాపురం మునిసిపాలిటీ ఆధీనంలో వున్న మార్కెట్టులు కాయగూరల్ స్టాండ్లు, కమేళాలు, 270 షెక్సన్ క్రీకీళ్ల రోడ్డు మార్జినులలోను నుంకములను వసూలు చేయుటకొను హక్కులును, రోజువారి మార్కెట్టులోని కొట్టులు, బస్సుస్టాండులోని కాఫీ హోటలు వగైరాలను మునిసిపల్ ఆఫీసువందు మునిసిపల్ కమిషనరు గారిచే తే 9-3-64 వ మధ్యాహ్నం 3 గం॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును. షరతులు ఆఫీసు వద్దనే తెలుసుకొనవచ్చును.

(సం) కె. ఆర్. రామమోహనరావు,
కమిషనరు, పిఠాపురం మునిసిపాలిటీ.

వేలం ప్రకటన

నెల్లికొండ పంచాయతీ
(కర్నూలు జిల్లా)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా 1964-65 సంవత్సరానికి (అనగా 1-4-64 తేదీనుండి 31-3-65 తేదీవరకు) నెల్లికొండ పంచాయతీ వారివుపంత మార్కెట్టు, బడ్డమెట్టు, బస్సు స్టాండు, కాయగూరల మార్కెట్టు, జంతువధశాల మరియు దివ్యుమార్కెట్టులలో దుకాణములు వసూలు చేయుహక్కు, హక్కు మరియు బస్సు స్టాండులో అలగట్లు పెట్టుకొను హక్కు, సంత మార్కెట్టు (పశువుల సంతతో) జమ కాబడు ఎత్తువు తీసుకొనుహక్కు మొదలైనవి 22-2-1964 నేరీ శనివారము ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఆఫీసునందు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారివద్ద, వారి అనుమతి పొందినవారిచే బహిరంగముగా వేలం వేయబడును. షరతులు, నోటీసులు, డిపాజిట్టు వగైరా వివరములు తెలియుటకు ఆఫీసునుండి ఆఫీసు వని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

పి. విశ్వనాథం చెట్టి బి. ఏ.,
కార్యనిర్వాహక అధికారి.
నెల్లికొండ కార్యాలయము, నల్లికొండ.
(కర్నూలు జిల్లా)

నోటీసు

దక్షిణ రైల్వే

ఇతర స్టేషన్లనుండి ప్రారంభమగు ప్రయాణములకు జారీచేయబడు టిక్కెట్ల విషయమై

విజయవాడ స్టేషన్లనుండి ప్రారంభమగు ప్రయాణములకు జారీచేయబడు టిక్కెట్ల విషయమై కడూరునుండి ప్రారంభమగు ప్రయాణములకున్ను మరియు దక్షిణ రైల్వేమీది ఉన్న స్టేషను నుండియైనను ప్రారంభమగు ప్రయాణములకున్ను మంగళూరు స్టేషను నుండి టిక్కెట్లు జారీచేయుటకు 1-6-63 మొదలు అధికారము యివ్వబడెను.

తదితర తేదీ 1-4-64 మొదలు యిటువంటి పికార్యమును బెంగుళూరు సిటీ, మదరాసు సెంట్రల్, మదరాసు-ఎగ్మూరు మరియు మధురై జంక్షన్ స్టేషన్లలో టిక్కెట్లు ఇవ్వబడును. కేంద్రేశ్వరమను మొదలైన యితరవిషయము లకు అయితే స్టేషన్ మాస్టర్ల వద్దనుండి పొందవచ్చును.

మద్రాసు-3 } వీఎస్ కమర్షియల్
13-2-64 } మేనేజరింగ్ డెంటెంటు.

టెండరు నోటీసు

దక్షిణ రైల్వే

విజయవాడ డివిజనునందు 1964-66 సంవత్సరానికి స్టోయిల్ హాండలింగు పనులకు సంబంధించిన 10-1-64 తేదీగల టెండరు నోటీసులోని, 3, 4, 5 మరియు 9 పేరాలలో క్రింది సవరణలు చేయడమైనది.

3 కాంట్రాక్టుకై కావలసిన ఎర్నెస్టు డిపాజిట్ రు॥ 2,500 చొప్పున కై సెన్సుఫీజుమీద ప్లాట్‌ఫారం స్టాల్ కాంట్రాక్టుకై క్రింది సంతకపుదారునికే తేది 29-2-64 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర వివరములను నెల్లూరుస్టేషన్ మాస్టరు వద్దనుండి పొందవచ్చును.

విజయవాడ 14-2-64	డివిజనల్ సూపరింటెండెంటు. (కమర్షియల్.)

టెండరు నోటీసు

కాళహస్తిమునిసిపాలిటీ, కాళహస్తి

ఈ క్రింద కమబరచిన వస్తువులను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు తే 28-2-64 4 గంటల లోపల ఈ క్రింద సంతకము గల వారికి చేరునట్లు పంపబడియును. పదరు సీల్డు టెండర్లు ఆ రోజే సా॥ 4-30 గంటలకు తెరువబడును. తదితర విషయములు మరియు టెండరు ఫారము ఈ ఆఫీసునుండి రు. 1/- చెల్లించి పొందవచ్చును.

1. స్టేషనరీ వస్తువులు, లైటింగు వస్తువులు, పబ్లిక్ హెల్త్ వస్తువులు, ట్రాక్టరు ఆయిల్స్ సున్నము, గడ్డి, గానుగ పిండి మరియు ప్రింటింగు మొదలగునవి.

(సం) ఇ. రామచంద్రన్,
కమిషనరు, కాళహస్తి మునిసిపాలిటీ, కాళహస్తి.

కాశ్మీర్ సమస్యపై తీర్మానంరాకపోవచ్చు

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాల ఒత్తిళ్లలో మార్పు రాగలదని, సమస్య పరిణామాలు ఏర్పడగలవని, ఇది పాన్సుకు ఆందోళనకరమని అన్నారు.

నార్వే ప్రతినిధి శ్రీయారిస్టీన్ మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య అంతిమపరిష్కారం జమ్మూ, కాశ్మీర్ ప్రజలకు సంతృప్తికరంగా వుండాలన్నారు. పరిష్కార విధాన ప్రధానాంశాలు భారత్, పాకిస్తాన్‌లు రెండింటికీ ఆమోదకరం కావాలన్నారు.

దిగువ సభ్యులను భద్రతామండలి ప్రోత్సహించాలన్నారు.

అనంతరం అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ప్రసంగించారు. శుక్రవారం సమావేశంలో చివర ప్రసంగించింది ఆయనే.

కాశ్మీర్‌పై భారత్ మధ్యవర్తిత్వానికి పన్నాగాలు పన్నింది భారత్, పాకిస్తాన్‌లకు శ్రీ స్టీవెన్సన్ విజ్ఞప్తి చేశారు.

మండలి చర్చల ముగింపునకు కృషి

జక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 15: సమష్టి అభిప్రాయానికి కట్టుపడి, కాశ్మీర్‌పై భద్రతా మండలిలో ప్రస్తుతపు చర్చను ముగించవలెనని దానికి మండలి సభ్యులు భారత్, పాకిస్తాన్‌లతో సంప్రతించి సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఏ తీర్మానమూ ప్రతిపాదించబడకుండా చేసేందుకు, ఆ విధముగా మనస్పర్థలు తొలగిలచేందుకు బ్రిటన్, ముఖ్యంగా అమెరికా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పి. టి. ఐ. నివేదిస్తున్నారు.

తీర్మానమూ ప్రతిపాదించబడకుండా చేసేందుకు, ఆ విధముగా మనస్పర్థలు తొలగిలచేందుకు బ్రిటన్, ముఖ్యంగా అమెరికా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పి. టి. ఐ. నివేదిస్తున్నారు.

తీర్మానం కై 24 గంటలలో వోటింగ్ జరగడం దుస్సాధ్యమనుకుంటున్నారు. ఇంతవరకు జరిగిన చర్చలద్వారా ఏదో నిశ్చయానికి వస్తామా అన్నది సందేహమేనంటున్నారు.

తీర్మానం తప్పితే మరి దేనికి దిగిరామనే పాకిస్తాన్ మొండిపట్టుదల ఇక్కాయంపు తప్పితే మరేమీకాదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

పూర్వపు తీర్మానాల ప్రవక్తి కాని, 'ప్లెబిసైట్' (జనవాక్యసేకరణ) ప్రవక్తి కాని, మధ్యవర్తిత్వ ప్రవక్తి కాని లేకుండా సమష్టి అభిప్రాయానికి తల వొగ్గడానికి భుట్టో సిద్ధంగానే వున్నారని, ముమ్మందు దీనిపై తప్పుడు వ్యాఖ్యానాలుచేసి సమస్యను చిరకాలం వుంచ వీలువుందని ఆయన అభిప్రాయమని అంటున్నారు.

భారత్—పాకిస్తాన్ ఒప్పందంకంటె మండలి సభ్యులమధ్య సమాధానానికి అమెరికా పూనికపై ప్రయత్నం ఇప్పటికు జరుగుతున్నట్లుకూడా తెలియవచ్చింది.

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌ను సమర్థిస్తూ పర్ పాక్టికిడిన్ ప్రసంగించినందుకు ఆగ్రహించినదని, బ్రిటిష్‌వారు భారత్‌కు అప్రమత్తత లేనని భారత్‌లో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ కలకత్తాలో చేసిన ప్రకటన పట్ల యిప్పటి భారతీయవర్గాల విస్మయం ప్రకటించినవి.

బ్రిటన్, అమెరికాలతో సమిత్రంలేకుండా ఆసియాలో కొత్త విషయాన్ని అమరిస్తున్న ప్రెంచి అధ్యక్షుడు డిగాల్‌మచూచి కామన్ వెల్త్ అవలి రాజ్యాలతో (బరోపాలినవి) భారత్ రాజకీయసంబంధాలు పెట్టుకొనే తరుణం మా సన్నమై నదనికూడా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటిష్ ఆర్థికమండలి వ్యవహారంలో బ్రిటన్‌ద్వారాకాక నేరుగా ఫ్రాన్సుతో సంబంధాలు పెట్టుకొంటేనే లాభదాయకమని భారత్ గ్రహించివుండడం ఈ సందర్భంలో గమనార్హమన్నారు. మండలిలో ప్రెంచి ప్రతినిధి శ్రీ పెడా ప్రసంగంలో భారత్‌పట్ల ఫ్రాన్సు మహాద్భావం సూచితమైనదంటున్నారు.

జీపు వేలము

ది 2-3-64 వ తేదీన ఉదయం 11 గం.కు శ్రీ కొవ్వూరు II-వ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో MPB 4092 జీపు వేలము వేయబడును. కావలసిన వారు వచ్చి పాడుకొని వెంటనే డబ్బు చెల్లించవలెను. వివరములకు ఆఫీసు పనివేయుకాలములో తెలిసికొనవలెను. ఎస్. పి. రంగప్ప, II-వ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు మేజస్ట్రేట్ కోర్టు, కొవ్వూరు.

నోటీసు

దక్షిణ రైల్వే

నెల్లూరుస్టేషనందు మూడుసంవత్సరముల కాలము, సంవత్సరమునకు రు. 2,500 చొప్పున కై సెన్సుఫీజుమీద ప్లాట్‌ఫారం స్టాల్ కాంట్రాక్టుకై క్రింది సంతకపుదారునికే తేది 29-2-64 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర వివరములను నెల్లూరుస్టేషన్ మాస్టరు వద్దనుండి పొందవచ్చును.

విజయవాడ 14-2-64	డివిజనల్ సూపరింటెండెంటు. (కమర్షియల్.)

టెండరు నోటీసు

కాళహస్తిమునిసిపాలిటీ, కాళహస్తి

ఈ క్రింద కమబరచిన వస్తువులను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు తే 28-2-64 4 గంటల లోపల ఈ క్రింద సంతకము గల వారికి చేరునట్లు పంపబడియును. పదరు సీల్డు టెండర్లు ఆ రోజే సా॥ 4-30 గంటలకు తెరువబడును. తదితర విషయములు మరియు టెండరు ఫారము ఈ ఆఫీసునుండి రు. 1/- చెల్లించి పొందవచ్చును.

1. స్టేషనరీ వస్తువులు, లైటింగు వస్తువులు, పబ్లిక్ హెల్త్ వస్తువులు, ట్రాక్టరు ఆయిల్స్ సున్నము, గడ్డి, గానుగ పిండి మరియు ప్రింటింగు మొదలగునవి.

(సం) ఇ. రామచంద్రన్,
కమిషనరు, కాళహస్తి మునిసిపాలిటీ, కాళహస్తి.

మోటారు బ్రేకుల తయారీ

పాడివద్ద టి. వి. ఎస్. ఫ్యాక్టరీకి శ్రీ కామరాజ్ ప్రారంభోత్సవం

మదరాసు, ఫిబ్రవరి 16: రోడ్లమీద మోటారు శకటాలను ప్రవేశపెట్టినప్పుడు, అవి వేగంగా ప్రయాణించటం ఆవశ్యకం. అవి త్వరత్వరగా వరుసలు తీసేటప్పుడు ప్రమాదాలకు తావులేకుండా వాటిని 'తక్కువ' నిలిపివేయగల సమర్థమైన వ్యవస్థ ఎంతైనా ముఖ్యం. తరవేగంతోపోయే మోటారు శకటాన్ని బ్రేకు వేయటానికి అమోఘమైన శక్తి కావలసి వుంటుంది. ఉదాహరణకు గంటకు 60 మైళ్ల వేగంతో పోయేవ్యక్తికు బ్రేకు వేయటానికి ఆవశ్యకమైన శక్తితో అయిదు టన్నుల బరువును ఎత్తవచ్చు అట్టి మోటారు శకటానికి కీలకప్రాయమవదగిన బ్రేకులను తయారు చేయారుటానికి "టి. వి. మందరం అయ్యంగార్ అండ్ సన్స్" "గర్లింగ్ లిమిటెడ్"—బ్రిటిష్‌సంస్థ—వారు యిక్కడికి మమూరు అరుమైళ్లదూరంలో పాడివద్ద వెంకటాపురం "బ్రేక్స్ ఇండియా" ఫ్యాక్టరీకి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విన్న పాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

అవ్విరకాల మోటారు శకటాలను పూర్తి బ్రేకులను తయారు చేయగల యీ సర్వ సమగ్రమైన ప్రాజెక్టు దేశంలో వెలకొనటం యిదే ప్రథమం. రు 2½ కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల స్థలంమీద నిర్మింపబడిన యీ ఫ్యాక్టరీ, పరిశ్రమిక శేత్రంగా రూపొందుతున్న ప్రాచీన శేత్రమైన పాడికివ్యవస్థాన్ని ఆపాదించింది.

ఈ ఉత్సవంకోసం ఫ్యాక్టరీకి అభిముఖంగా వున్న సువిశాలమైన ఆవరణలో పెద్దవందిరి వేయబడ్డది.

ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం జరిపిన శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం-ఉభయులూ రాష్ట్ర పారిశ్రామిక పురోభివృద్ధికి ముఖ్యంగా మోటారుకార్ల విడిభాగాలను తయారు చేయటంలో టి. వి. ఎస్. సంస్థలు పాటిస్తున్న కృషికి జోహార్లు అర్పించారు.

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, కంపెనీ వ్యవస్థాపకులైన వర్గీయ శ్రీ టి. వి. మందరం అయ్యంగార్ తొలదర్శచిత్రాన్నిఆవిష్కరించారు. రాష్ట్రంలో మోటారుకార్ల పరిశ్రమకు పితామహుడుగా ఆయనను అభివర్ణించారు.

టి. వి. ఎస్. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రాజు, సభికులకు స్వాగతం చెప్తూ, ఫ్యాక్టరీ చరిత్రను వివరించారు. ఫ్యాక్టరీ తయారుచేసే బ్రేకులలో ముందు 85 శాతంవరకు దేశీయ భాగాలు వుంటాయనీ, మూడు సంవత్సరాల్లో యీ శాతాన్ని 95 కు పెంచటం జరుగుతుందనీ ఆయన చెప్పారు. బ్రేకులను గిట్టుబాటు ధరలకు ఉత్పత్తి చేయటానికి వీలుగా వాటిని ప్రమాణబద్ధం చేయటంకోసం వివిధ మోటారు సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

తరువాత 'గర్లింగ్ లిమిటెడ్' జనరల్ మేనేజర్ శ్రీ ఎం. దిల్లియు. కెండల్ ప్రసంగిస్తూ దేశంయొక్క పురోభివృద్ధికి ఆవశ్యమైన విదేశీద్రవ్యము సాంకేతిక విజ్ఞానము సమస్యలను కొంతవరకు అధిగమించటంలో భారత్‌కు తోడ్పడగలుగుతున్నందుకు తాము ఆనందిస్తున్నామన్నారు.

పారిశ్రామికరంగంలో ముఖ్యంగా మోటారు కార్ల విడిభాగాల తయారీతో యింతవరకు పాదించబడిన అభివృద్ధి మదరాసుకు గర్వకారణమని శ్రీ వెంకట్రామన్ అన్నారు. మోటారుకార్ల విడిభాగాల ఉత్పత్తి క్రమక్రమంగా వృద్ధి చెందుతున్నదని తెలుపుతూ 1951 లో రు 10 లక్షల విలువగల విడిభాగాలు ఉత్పత్తికాగా 1962 లో వీటివిలువ రు 18 కోట్లుకు పెరిగిందన్నారు. మూడవ ప్రణాళికాంతానికి రు 30 కోట్ల లక్ష్యాన్ని సాధించగలమనే ఆశిస్తున్నామన్నారు.

చిన్నకారును ఉత్పత్తిచేసే విషయంలో కార్లను భారీఎత్తున ఉత్పత్తి చేసేప్పుడేవాటి నిలువ తగ్గుతుందనీ ఏవైనా ఒక మోటారు కార్ల సంస్థ ఏడాదికి 60 వేల కార్లను, తయారు చేయగలిగేస్థితిలో లాభకరీదు విధిగా తగ్గుతుందనే మంత్రి తెలిపారు.

శ్రీ సుందరం అయ్యంగార్ క్రమశిక్షణ నియమవర్తన ఆయన కుమారులకు అబ్బిన వన్నారు.

ముఖ్య అతిథులకు 'బ్రేక్స్ ఇండియా' అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. సంతానం ఆరంభంలో పూలమాలలు వేశారు.

ఈ సంస్థ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. కృష్ణా వందన సమర్పణ చేశారు.

వివాహసందర్భంలో విందు

హైదరాబాద్, ఫిబ్రవరి 15. ఆరోగ్యశాఖ మంత్రి చల్లపల్లి రాజా శ్రీ ఎస్.ఆర్.వై. శివరామప్రసాద్ దంపతులు నిన్న సాయంత్రం పత్తేమైదాన్‌లో తమ జ్యేష్ఠకుమారుడు చి॥ మల్లికార్జున్‌ప్రసాద్‌కు చి॥ సా॥ లలిత (శ్రీ ఆర్. ఆర్. రామస్వామినాయుడుగారి కుమార్తె)తో వివాహం జరిగిన సందర్భమున గొప్ప సత్కార విందు ఏర్పాటుచేశారు.

గవర్నరు శ్రీ నగేష్, శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి, ఇతరమంత్రులు, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి, కార్యదర్శులు, పుర ప్రముఖులు పలువురు పత్కారవిందుకువచ్చారు. అల్పాహారవిందు అనంతరము వైజ్ఞానిక కార్యక్రమం జరిగింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: సమితి కార్యదర్శి "కేబినెట్" అధిపతి శ్రీ పి. వి. పరమేశ్వరన్ నేడు శ్రీ వెంకటాచారి కలుసుకొని, శ్రీ రాంట్ శుభాకాంక్షలను ప్రధానికి అందజేశారు. శ్రీయుతులు టి. టి. కె, పి. సుబ్రహ్మణ్యం, ఎం. జి. దేశాయ్, ఇంకా ఇతర ఉద్యోగులను కలుసుకొని మాట్లాడారు.

భారత్‌లో టేబుల్ టెన్నిస్:

హైదరాబాద్ జట్లకు జయాపజయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: నేడిక్కడ రైల్వే స్టేడియమ్‌లో 25 వ జాతీయ, అంతరరాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రారంభోత్సవం జరిపారు.

నేడు పురుషుల పోటీలలో హైదరాబాద్ మైసూర్‌ను 5-0 మ్యాచీలతో ఓడించింది. కాని మద్రాసుచే 0.5 మ్యాచీలతో ఓడిపోయింది. స్త్రీల పోటీలలో మైసూర్ హైదరాబాద్‌పై 3-1 మ్యాచీలతో గెలుపొందింది.

నిరుటి ఛాంపియన్లు శ్రీ జయంత్‌హోరా, శ్రీమతి ఉషా నందరాజ్ శ్రీ కబీర్‌కు పరిచయం చెయ్యబడినారు.

నేటి పోటీలను ప్రారంభించేముందు రాజకుమారి అమృత్‌కౌర్ సంస్మరణార్థం రెండు నిముషాలపేపు నిశ్శబ్దత పాటించారు

హైదరాబాద్ పురుషులటీములో ఎస్. అజం, కాశీంఅలీ, కుర్షీద్‌అలీ, స్త్రీల టీములో కుమారి ఎస్. రెడ్డి, ఇ నరోజిని కలరు.

నేడు జరిగిన పురుషులటీమ్ పోటీలో మిగిలిన వలిలాలి (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు)

ఢిల్లీ: పింపరం 5-0 మ్యాచీలు.
మధ్యప్రదేశ్: రాజస్థాన్ 5 2
ఉత్తరప్రదేశ్: బీహార్ 5-0
మైసూర్: రాజస్థాన్ 5-4
బెంగాల్: గుజరాత్ 5-1
రైల్వేస్, మధ్యప్రదేశ్ 5-0
ఢిల్లీ—విదర్భ 5-0
బొంబాయి, కేరళ 5-0
శ్రీలంక: పంజాబ్ 5-0

బీహార్ సోకర్ జట్టుపై రైల్వేస్ గెలుపు

అప్పలరాజు ప్రతిభ

మద్రాసు, ఫిబ్రవరి 15: నేటి పాయంకాల మిక్కడ కార్పొరేషన్ స్టేడియమ్‌లో జాతీయ ఫుట్‌బాల్‌పోటీలలో లీగడ సమర్జీ అయిన రైల్వేస్—బిహార్‌లు తిరిగి పోటీ చెయ్యగా రైల్వేస్ 4-1 గోలులతో గెలుపొంది క్వార్టర్ ఫైనలులో పంజాబ్‌తో పోటీచేసే అర్హత సంపాదించింది.

బీహారీలు రైల్వేవారికంటె పటిమ (స్టామినా) కలవారైనా, యుక్తులు, జిత్తులూ కలవారే అయినా, మరింత దీక్షా నక్కులతో ఆడినా పోల్స్‌కుదిగి పెనాల్టీలు, ఫ్రీకిక్‌లయిచ్చి వాటిద్వారా రెండుగోలులు చేయించుకొని, ఆ పిమ్మట నిరుత్సాహులై ఓటమి పని మానారు.

రైల్వే జట్టునాయకుడు శ్రీ అప్పలరాజు గోలు ప్రాంగణంలో, ప్రత్యర్థులు ఇద్దరు ముగ్గురువున్నా వారిని దాటిపోగల కోణంలో బంతిని ఫిరంగిగుండులా వంపడంలో విశేష ప్రజ్ఞ ప్రదర్శించారు. ఆయన ఆ విధంగానే రెండు గోలులు కొట్టారు.

రైల్వేవారు ఈ టోర్నమెంటులో ఇంకా నిలబడాలి అంటే మరింత 'స్టామినా' చేగమూ అలవరచుకొనడం అవసరం.

రెండు టీముల వివరమిది.

రైల్వేస్: మండల్ (డి. దాస్), అరున్ ఘోష్, పి. ముఖర్జీ, ఎస్. మిత్రా, ఆలీ, టిర్కీ, బి. మిత్రా (కె జి. ముఖర్జీ), రాజేంద్రమోహన్, ఆంధోని, అప్పలరాజు, దాస్‌వాడరి.

బీహార్: జోహా (మన్నా), డి. ఘోష్, ప్రసాద్, కర్మార్కర్, గోమియో, పిన్హా, స్టాన్లీవాజ్, భూపన్‌మిత్రా, రంజాన్, మిథూలాల్, హమీద్ (హమీద్ యుక్తులు మిక్కిలి ప్రశంసనీయం.)

నేతాజీ స్పోర్ట్స్ క్లబ్ వార్షికోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 16: తెన్న నగరం ఫుట్‌బాల్ రంగంలో ప్రఖ్యాతి వహించిన నేతాజీ స్పోర్ట్స్ క్లబ్ నిన్న సాయంకాలం 17 వ వార్షికోత్సవం జరుపుకొన్నది. మద్రాసు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. బాలకృష్ణపిల్లై అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. ఎస్. చౌదరి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి. ఆర్. గోవిందరాజన్ వార్షిక నివేదికను అందజేస్తూ కొత్త ఆటగాళ్ళకు ఆశా కిరణాలుగా వుంటున్న క్లబ్బులకు సహాయావశ్యకతను వివరించారు.

శ్రీ ఎస్. ఆర్. మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ స్వామిక రంగంలోని సంస్థలు క్లబ్బులమంచి ఆటగాళ్ళను తీసుకొని ఉద్యోగాలివ్వడం ఒక విధంగా పార్శ్వదాయకమేనన్నారు.

శ్రీ ఎస్. విఠల్ ప్రసంగిస్తూ క్లబ్బులకు రాష్ట్రీ క్రీడా సంఘాలు సహాయం చెయ్యవలసిన అగత్యం వివరించారు.

శ్రీ బాలకృష్ణపిల్లై ఉపన్యసిస్తూ నేతాజీ బోస్ పేరిట నేతాజీ క్లబ్ తన రంగంలో నాయకత్వం వహించగలదన్నారు

ఇంగ్లండు 4 కు 366

నైట్‌చే 127 పరుగులు

కాన్పూర్, ఫిబ్రవరి 17: భారత్, ఇంగ్లండు జట్ల (పిరికి) టెస్ట్ క్రికెట్ పోటీలో నేడు (రెండవ రు) మధ్యాహ్న భోజన విరామసమయానికి ఇంగ్లండు వాలుగు వికెట్ల నష్టానికి 36 పరుగులు గావించింది.

స్కోరు: లోవ్-బి — హనుమంత్‌సింగ్—బి-వద్కర్ని 67.
ఎడ్రిచ్-సి-ఎటాకి—బి—బోర్డే—35
స్మిత్-సి. బోర్డే-బి. గుప్తే 38.
వైట్-సి మంజ్రేకర్-బి. జయసింహ-127.
పార్సిట్ (బాట్‌కాలేదు)-69.
కాడ్రే (బాట్ కాలేదు)-0.
ఎక్స్‌ట్రాలు-30.

నిన్నసాయంకాలం ఆట ఆపు చేసేసరికి ఇంగ్లండు మూడువికెట్లకు 252 పరుగులు గావించింది.

ఇంగ్లండు వెళ్లే ఆస్ట్రేలియాజట్టు

సిడ్నీ, ఫిబ్రవరి 13: ఈ వేసవిలో ఇంగ్లండులో పర్యటించగల ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టుకు క్రింది ఆటగాళ్ళు ఎన్నికైనారు.

బూత్ (వయసు 30 సంవత్సరాలు) బర్న్ (31), కానరి (24), కార్లింగ్ (22), కావర్ (23), గ్రాట్ (36) హాక్ (24), జర్మన్ (27), తరే (26), మార్టిన్ (61), మెకెంజీ (22), ఒనీల్ (26), పాటర్ (26), రెడ్‌పాత్ (22), సెల్లర్స్ (22), ఆర్. బి. సింప్సన్ (28), టి. వీవర్స్ (26)

డ్రాయింగ్ గ్రేడు I లోయర్ ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12. సంగీత విద్య, కళలకు సంబంధించిన రాష్ట్రమండలి 1963 డిసెంబరులో నిర్వహించిన డ్రాయింగ్ గ్రేడు I (లోయరు) పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులైనారు 1964 మే లో జరిగే గ్రేడు II హాయర్ పరీక్షకు దరఖాస్తులు పంపుకునే వ్యవధిని అవధారణము లేకుండా మార్చి 2 వ తేదీవరకు పొడిగించారు.

డ్రాయింగ్-గ్రేడ్ I (లోయరు)

మొదటి తరగతి

విశాఖపట్నం 34 49.
గుంటూరు 98 మాత్రం.
నెల్లూరు 111 మాత్రం.
అనంతపురం 127 130.
హైదరాబాద్ 163 175 181 183 186 188.

రెండవ తరగతి

శ్రీకాకుళం 1 2 3 4 6 17 19 20 30.
విశాఖపట్నం 32 33 36 40 45 46 47 48 53 54.
రాజమండ్రి 56 57 58 60 61 62 67 70 71 72
ఏలూరు 81 85 86 87 88 89 90 92.
విజయవాడ ఎవరూ హాజరుకాలేదు.
గుంటూరు 103 105.
నెల్లూరు 113 114
కర్నూలు 122 125
అనంతపురం 128 129 132
కడప 133 137 141.
చిత్తూరు 154 మాత్రం
హైదరాబాద్ 160 161 162 164 166 169 170 171 172 173 176 178 180 182 185 187 189

రాంచీ భారీయంత్ర పరికరాల ఫ్యాక్టరీ

అగ్ని ప్రమాదంవల్ల కొద్దినష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14. క్రిందటినెల రాంచీలోని భారీయంత్ర పరికరాల ఫ్యాక్టరీ అగ్నిప్రమాదానికి లోనైందువ భారీ ఇంజనీరింగ్‌సంస్థ ఉత్పత్తి కార్యక్రమానికి విఘ్నా అవరోధం ఏర్పడితే అది సాధ్యమైనంత తక్కువకాలంమాత్రమే ఉంటుందని ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖామంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

శ్రీ ఎస్. ఎన్. చతుర్వేది ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికితేస్తూ లేవదీసిన తీర్మానంపై శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

అగ్నిప్రమాద కారణాన్నిగూర్చి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని, అది ముగిసాక సంస్థ యాజమాన్యంలో ఏవైనా లోటుపాట్లు ఉన్నాయేమో చూడటానికి పార్శ్వతిక దర్యాప్తు జరుపబడుతుందని మంత్రి తెల్పారు. పోలీసులు తమ దర్యాప్తులో కార్మిక సంఘంలోని చీలికలు అగ్నిప్రమాదానికి కారణమా అనే అంశాన్నికూడా పరిశీలించగలరని నమ్ముతున్నామని ఆయన చెప్పారు.

మైసూరు ముఖ్యమంత్రి చేతి మణికట్టుకు దెబ్బ

స్నానాలగదిలో పడినఫలితం

బెంగుళూరు, ఫిబ్రవరి 15: స్నానాలగదిలో క్రింద పడినందువ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పకు ఎడమచేతి మణికట్టు ఎముక విరిగింది. వాక్కర్లు ఆయన చేతి మణికట్టుకు ప్లాస్టర్‌వేశారు. 10 రోజులు విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు సలహాయిచ్చారు. (స్వ. పి.)

అత్యవసర పరిస్థితి: పార్లమెంటు ఆమోదం

పొందాలని కోరేబిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: రాజ్యాంగం 352 మాత్రాన్నుపరించి రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి ప్రకటనగావిస్తే దానికి ఉభయసభల ఆమోదం లభించడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించేబిల్లును ఒక ప్రయివేటు సభ్యుడు శ్రీ యశపాల్‌సింగ్ నేడు ప్రవేశపెట్టారు.

ఆయన మాట్లాడుతూ ఆరు నెలల అనంతరం పార్లమెంటు తమ ఎగ్జిక్యూటివ్‌కు మంజూరుచేసిన ఆపత్కాలపు అధికారాలను మర్చినియోగ పరచడం జరిగిందో లేదో నిర్ణయించడానికి వీలు కలుగుతుందని, ముమ్మందు ఆట్టి అదుపు విధించడానికి అవకాశం లభిస్తుందని అన్నారు.

మరో బిల్లుమకూడా శ్రీ యశపాల్‌సింగ్ ప్రవేశపెట్టారు. ఇది 1952 అమ్రుల స్వాధీనపుచట్టాన్ని సవరించింది. స్వాధీనం జరిగినరోజున పుండిన మార్కెట్‌రేటు ఇట్టే పరిహారం చెల్లించాలని ఈ సవరణ కోరుతున్నది.

శ్రీ ఎన్. ఆర్. అయ్యర్ (కాం) ఒకబిల్లు ప్రవేశపెట్టారు, మొదటితరగతి రైలు ఛార్జీకి-విమానప్రయాణం ఛార్జీకిగల తేడాను చెల్లిస్తే విమానప్రయాణం చేయడానికి పార్లమెంటు సభ్యులకు వీలు కలిగించాలని ఈ బిల్లు సూచిస్తున్నది. దేశవ్యాప్తంగా 27 కోట్ల మంది లోజుకు 7½ లక్షల రూపాయిలతో తీసుకుతడగా పార్లమెంటు సభ్యులు ఇట్టి అదనపు సౌకర్యాలను పొందరాదని శ్రీ ఎన్. ఎం. జెనర్జీ వ్యతిరేకించారు.

విమాన ప్రయాణాలవల్ల దూర ప్రాంతాలలోవున్న సభ్యులు తమ నియోజకవర్గ పనులతో తరుచు సంబంధాలు పెట్టుకునేందుకు వీలుంటుందని శ్రీ అయ్యర్ సూచించారు

సర్వశ్రీ కంపేలి పిల్లందికి పారిశ్రామిక వివాదాలచట్టం, కార

పి.ఎస్.పి.నుంచి అశోక్ మెహతా బహిష్కరణ

కార్యవర్గం తీర్మానం: ముగ్గురు సభ్యుల ప్రతిఘటన: పార్టీలో చీలికవచ్చే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:

'ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు సోషలిస్టు ఉద్యమ నిర్మాతలలోనూ, పార్టీ మాజీ అధ్యక్షులలోనూ ఒకరైన శ్రీ అశోక్ మెహతా సభ్యత్వాన్ని "అంతం" చేసింది.

వేటిపాతి రూర్కీనుంచి ఇక్కడికు తిరిగి వచ్చిన శ్రీఅశోక్‌మెహతా, పి.ఎస్.పి. జాతీయ కార్యవర్గం చేసిన ఈ నిర్ణయంపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

శ్రీ మెహతా రాజకీయ అభిప్రాయాలతో ఏకీభవించే కొందరు పి.ఎస్.పి. నాయకులు రేపు ఆయనను కలుసుకోవచ్చు.

ముందు అనుకున్నట్లుగానే జాతీయ కార్యవర్గం నిర్ణయం ఏకగ్రీవంగా జరిగిందనీ, ఈ ఏకవాక్య తీర్మానానికి అనుకూలంగా 15 మంది సభ్యులు ఓటువేయగా ముగ్గురు సభ్యులు వ్యతిరేకించారు. పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనాథ్ పాయ్, శ్రీయుతులు పరీద్ అన్సారీ, జెండాసింగ్ తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

శ్రీ అశోక్‌మెహతా సమితిలోని భారత ప్రతినిధివర్గం సభ్యత్వాన్ని, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్ష పదవిని అంగీకరించిన దరిమిలా ఏర్పడిన వివాదం ఇంతటితో సమాప్తమైంది.

శ్రీ మెహతా కొంతకాలంగా తమపార్టీలో, కాంగ్రెసులో విలీనం కావాలంటున్న వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీయుతులు జస్వంత్‌మెహతా, గురుపాదస్వామి, రోహిత్‌దవే సహా ఏడుగురు పార్లమెంటు సభ్యులు, ఈ వ్యవహారాన్ని యావత్తు ఏప్రిల్‌లో జరుగనున్న పార్టీ జాతీయమహాసభకు నివేదించాలని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం.జోషీకి విజ్ఞప్తి చేశారు.అయితే ఆ తీర్మానం ఆమోదం పొందలేదు.

జాతీయ కార్యవర్గం నిర్ణయం మూలంగా కొంతమంది సభ్యులు పార్టీనుంచి నిష్క్రమించవచ్చు. అయితేవారు ఆ తరువాత కాంగ్రెసులో చేరేదీ లేనిదీ ఇంకా స్పష్టంగా తెలియలేదు.

ఈ నిర్ణయంజరిగిన వెంటనే పలువురు పి.ఎస్.పి. నాయకులు, శ్రీ మెహతా అభిమానులు సమావేశమై, ఇకమీదట తాము అనుసరించవలసిన పంథాసుగూర్చి చర్చించారు. వారు రేపు మళ్లీ సమావేశమై ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తోంది.

1952 సార్వత్రిక ఎన్నికల ఎన్నికల అనంతరం పార్టీ ఏర్పాటు అయింది అగాయితూ, తమ అగ్రగామీయకులలో ఒకరిమీద పార్టీ ఇలాంటి తీవ్రచర్య తీసుకోవటం ఇది రెండవ సారి. 1955 లో జాతీయ కార్యవర్గం డా. రామ్ మనోహర్ లోహియాను "సభ్యుల వాక్స్వాతంత్ర్యం" అన్న సమస్యపై పార్టీనుంచి తాత్కాలికంగా తొలగించింది. తమను బహిష్కరించేందుకు తుదినిర్ణయం జరిగేలోగా డా. లోహియా ఆదివు జూన్ మాసంలో సోషలిస్టు పార్టీని స్థాపించారు.

నేడుజరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. జోషీ కాక దిగువసభ్యులు హాజరయ్యారు: శ్రీయుతులు నాథ్ పాయ్, సురేంద్ర నాథ్ ద్వివేది, ప్రేమ్‌భాసిన్, గంగా శరణ్ సిన్హా, పీటర్ ఆల్వారెస్, ఫరీద్ అన్సారీ, హీరూ భారువా, రేబు బాబా, ఎస్. జి. గోరే, హెచ్. వి. కామత్, నిరంజన్ సింగ్, బచన్ సింగ్, కర్పూరీ ఠాకూర్, జెండాసింగ్, త్రిలోక్‌సింగ్, హర్‌భజన్ సింగ్, బ్రిజ్ మోహన్ తూపాన్, వరకూనన్ త్రిపాఠి.

ప్రత్యేక ఆహ్వానంమీద హాజరైన వారు: శ్రీయుతులు రోహిత్ దవే, ఎం. ఆర్. దండవాటే, శిశిర్ కుమార్, మరేంద్ర మోహన్, సుశీల్ దాస్, విద్యుత్‌బాసు, జేసీ ప్రసాద్ మాథ్యూ, రూప్ నారాయణ్.

తీర్మానంమీద జరిగిన ఓటింగ్‌లో 18 మంది సభ్యులు పాల్గొన్నారు. శ్రీ హెచ్. వి. కామత్ అప్పుడు అక్కడ లేరు.

పార్టీ నిబంధనావళి ననుసరించి జాతీయ కార్యవర్గం నిర్ణయానికి వ్యతిరేకంగా శ్రీ మెహతా ఇప్పుడు విజ్ఞప్తిచేసుకోవచ్చు. ఒక తీర్మానాన్ని ప్రతిపాదించటంద్వారా పార్టీ సభ్యుడెవరైనా చర్చను కోరవచ్చు.

జాతీయ కార్యవర్గం గత డిసెంబరు మాసంలో బొంబాయిలో సమావేశమైనప్పుడు పార్టీకి రాజీనామా చేయవలసిందిగా శ్రీ మెహతాను "అర్థించింది". కాని శ్రీ మెహతా అందుకు నిరాకరించారు. ఆ తరువాత బొంబాయిలో తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు.

శ్రీ మెహతాను రాజీనామా చేయవలసిందిగా "అర్థించాలి" బొంబాయి సమావేశంలో ప్రతిపాదించబడిన తీర్మానానికి అనుకూలంగా ఏడుగురు సభ్యులు, ప్రతికూలంగా ఎనుగురు సభ్యులు ఓటుచేశారు.

దేశంలో పరిశ్రమల అభివృద్ధి

భారత పెట్టుబడి కేంద్రం కృషి

బొంబాయి, ఫిబ్రవరి 14: భారతపెట్టుబడికేంద్రం ఇంతవరకు దేశంలో 57 పరిశ్రమలను విదేశీ సహకారంలో ఎంచేల్పుదానికి తోడ్పడిందని ఆ కేంద్రం అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. మెహతా నేడు నిరదుచేశారు.

ఈ పరిశ్రమలు మొత్తం రూపాయలు పెట్టుబడి 50 కోట్లని, ఇందులో రెండు కోట్ల 50 లక్షలు విదేశీద్రవ్యపు నిధి యుంగూడా ఫుట్టుదని అన్నారు.

ఈ కేంద్రాన్ని నెలకొల్పి ఇప్పటికి మూడేళ్లు నిండాయి.



ఆణుశక్తి వినియోగంతో జౌషధోత్పత్తిలోనూ, తదనుబంధ శాస్త్రాలలోనూ పరిశోధన సాగించే సంస్థను రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ 13 న సందర్శించారు. ఆసంస్థ నిర్వహణాధికారి శ్రీ హెచ్. వెంట్ కర్వల్ ఎస్. కె. మజుందార్ సంస్థలోని వివిధవిభాగాలను రక్షణ మంత్రికి చూపెట్టారు. న్యూఢిల్లీలోఉన్న ఈసంస్థ ప్రజలమ్మిన రోగాలను కనిపెట్టి ఎదిత్పచేసే సంస్థలలో చాలా పెద్దసంస్థ.

అభివృద్ధి పనులకు 50 కోట్లడాలర్ల ఋణం

పాకిస్తాన్ అభ్యర్థన

- కరాచీ, ఫిబ్రవరి 13: 1964-65 లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ గా ఐ పాకిస్తాన్ ప్రపంచ బ్యాంకు తాలూకు ఋణదాతల సంస్థను 50 కోట్ల డాలర్ల రుణాన్ని కోరవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పాక్ అవసరాల తాలూకు అంచనాలు ఇంకా నిర్ణయించబడలేదు. అయినా పాకిస్తాన్ ద్వితీయ ప్రణాళికలోని చివరి సంవత్సరానికి ఇవ్వదలుచుకుంటున్న ప్రపంచబ్యాంకు. ఆమోదించిన మొత్తంకన్నా 9 కోట్లడాలర్లను తగ్గించి కోరుతుందని భావిస్తున్నారు. ఋణదాతలు క్రిందటిసారి సమావేశమైనప్పుడు పాక్ కార్యక్రమాల నిర్వహణ సంతృప్తికరంగ ఉంటే 1964-65 సంవత్సరానికి 59 కోట్ల డాలర్ల సహాయంకోసం పాక్ చేసిన అభ్యర్థనను సమర్థించటానికి అంగీకరించారు.

ఎగుమతులు పెరిగినందువల్ల, పాకిస్తాన్ ద్వితీయ ప్రణాళికా కార్యక్రమాలకు విదేశీ పెట్టుబడులపై ఆధారపడటం సుమారు 41 శాతానికి తగ్గుతుందని అనుకుంటున్నారు. ప్రణాళికలో చేసుకున్న అంచనా 49 శాతం.

పాకిస్తాన్‌కు ఇంతవరకు 170 కోట్ల డాలర్ల సహాయానికి వాగ్దానాలనుఅందుకున్నది. అందులో ఋణదాతల సంస్థకు చెందిన రాజ్యాలు 9 కోట్ల డాలర్లు సహాయం చేస్తామన్నాయి.

ప్రపంచ బ్యాంకు, పాలుగు మిత్ర రాజ్యాలు పాకిస్తాన్‌కు 31½ కోట్ల డాలర్ల సహాయానికి ఇచ్చందం ముసాయిదా ఈ మధ్య ప్రపంచబ్యాంకు సలహాదారు సర్ విలియం ఇలిఫ్‌తో సంప్రతింపులు జరిగిన తరువాత పూర్తి చేయడం అయినట్లు లండన్ నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

సర్ విలియమ్‌తో సమాలోచనలకు వచ్చిన ఇద్దరు పాకిస్తాన్ అధికారులు శ్రీ ఎస్. ఎస్. యూసఫ్, శ్రీ ముజఫర్ అహ్మద్ చౌధరి ఫిబ్రవరి 7 సహాయంలో కరాచీ వెళ్లారని పాక్ ప్రతినిధి ఒకరు తెల్పారు.

ప్రపంచ బ్యాంకు, బ్రిటన్ అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు ఇచ్చే ఈ సహాయాన్ని పశ్చిమ పాకిస్తాన్‌లోని జల విద్యుత్ ప్రాజెక్టులకు వినియోగించనున్నారు.

ముసాయిదా ఒప్పందాన్ని ఇచ్చేవారు సహాయం మిస్తున్న రాజ్యాల తుది ఆమోదానికి పంపిస్తారని పాక్ ప్రతినిధి చెప్పారు. తుది ఆమోదం పొందాక అది సింధూనదీలోయ సంధిపోనిభాగం కాగలదని ఆయన అన్నారు.

దీనితో పాకిస్తాన్ మొత్తం ఋణం 114 కోట్ల 20 లక్షల డాలర్లు.

చాకోను తొలగించాలని సైఫన్ వర్గం పట్టుదల

కేరళ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశం ఏర్పాటు

శ్రీలంకలో చౌ పర్యటన: ఫిబ్రవరి 26 నుంచి

నౌకాకార్యాలయం ఏర్పాటు వార్తగురించి వివరణ

కొలంబో, ఫిబ్రవరి 14: చైనాప్రధాని శ్రీ చౌఎన్‌లై ఈనెల 26 నుంచి మార్చి 1 వరకు శ్రీ లంక సందర్శిస్తారని విదేశవ్యవహారాలశాఖమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫెలిక్స్ బండారునాయకే నేడు పత్రికా ప్రతినిధులతో ప్రకటించారు. ఉభయదేశాల ప్రధానమంత్రులు ఏ అంశాలగురించి చర్చిస్తారో తమకు తెలియదని, మామూలుగా సమస్యలు ప్రయోజనాలను సంబంధించినవే అయివుంటాయని అన్నారు.

శ్రీ జయవర్ధనే మాట్లాడుతూ ఈ రాకకు ఏదో చేరే అర్థంవుండే వుండాలన్నారు కొలంబోలోగాని ట్రింకోమలైలోగాని ఒక నౌకా విషయాల కార్యాలయంవంటి నెలకొల్పుకో నివ్వాలని బ్రిటిష్ చైనాప్రధాని ఒకసూచన చేయనున్నట్లు తమకు తెలిసిందన్నారు.

చైనీయులకు నౌకాస్థావరం మంజూరుచేసే ప్రసక్తే లేదని శ్రీ బండారునాయకే హామీ ఇచ్చారు. ఈ కార్యాలయం ఏర్పాటు వార్తగురించి తాము వినలేదని చెప్పారు. ఒకవేళ రాయబారకార్యాలయంలో ఇట్టి విభాగాన్ని నెలకొల్పుదలచినా అందుకు శ్రీలంక అధ్యక్షతలో చర్చలు సాగిస్తారని తాము భావించడం లేదన్నారు. చైనాప్రధాని రాకకు తాము పూర్తి మద్దతునిస్తామని తెలిపారు.

త్రివేంద్రం, ఫిబ్రవరి 16: కేరళ మంత్రివర్గంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని తొలగించేందుకు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆదేశించిన తరువాత మంత్రి శ్రీ పి.టి. చాకో, కేరళ ప్రదేశ్ కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎం. స్టీఫెన్ (ఎం. ఎల్. ఏ)నాడు చేసిన ప్రకటనవల్ల వస్తున్న పరిణామాలను పరిశీలించేందుకు రాష్ట్రశాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యవర్గము నేటి సాయంత్రము ముఖ్యమంత్రి అధికార నివాస భవనములో సమావేశమవుతున్నది. రేపు సాయంత్రం శాసనసభ కాంగ్రెసుపార్టీ సర్వసభ్య సమావేశము జరుగుతుంది.

ఒకమంత్రిపై న్యాయంగా కనిపించే ఆరోపణ ఉన్నప్పుడు ఆమంత్రి పదవిలో వుండవచ్చా? లేదా? అన్నది ప్రధాన సమస్య అనీ, కేరళ మంత్రివర్గములో ఏలికలున్నాయనే అభిప్రాయాన్ని శ్రీ చాకో ఉద్దేశ పూర్వకముగా తమప్రకటన ద్వారా కల్గించలేదనీ, తాజాగా నేరానికే అయినను మంత్రివర్గములో ఉంచరాదని శ్రీ స్టీఫెన్ తమ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ స్టీఫెన్ ప్రకటన కేంద్రపార్లమెంటరీబోర్డు అదేశాన్ని ప్రశ్నించేదిగావుంది.

శ్రీ స్టీఫెన్ తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "పీపీ కార్యప్రమాదానం తరం శ్రీ చాకోపై చేయబడిన ఆరోపణలను, పెట్టబడిన అమలాలనునివృత్తి చేసేంత వరకు మంత్రివర్గంలో మంత్రిగా ఆయనను ఎంపికచేయటము చెప్పవోతగ్గంతమంది కాంగ్రెసు శాసనసభ్యులకు ఆ తేదీనాయంగా వుంది, చాకోపై ఇదమిత్థమైన ఆరోపణంతో ఒక నిజాన్ని పనా సత్రమును శాసనసభ కాంగ్రెసుపక్షనాయకుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీశంకర్‌కు వారు సమర్పిస్తారు. శ్రీ చాకోను మంత్రివర్గమునుండి తొలగించాలని, ఆయనపై చేయబడిన ఆరోపణలగూర్చి వ్యాయవిచారణ జరిపించాలని కోరుతారు. ఈ కోరికలకు శ్రీశంకర్ అంగీకరించకపోతే, రాజీనామాలు యిచ్చేందుకు వారు అనుమతిని కోరుతారు.

శ్రీ చాకో తమ ప్రకటనలో, ముఖ్యమంత్రిపై తీవ్రఆరోపణలు చేశారు తమ నాయకునిపై ఏదైనా చెప్పదిలుంటే కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో చెప్పివుండవచ్చు, కాని శ్రీ చాకో ఢిల్లీనుండి త్రివేంద్రమువచ్చి, తమ నాయకుని బహిరంగంగా విమర్శించడము చాలా అక్రమమైన చర్య. ఈ ప్రభుత్వము స్థిరంగా ఉండకుండా చూచేందుకు శ్రీ చాకో కుట్రపన్నుతున్నట్లు కన్పిస్తుంది. నాయకత్వ సుస్థిరతకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు కన్పిస్తుంది"

కాని ప్రమాదము అల్పమైనదనీ, ముఖ్యమంత్రి మొదట అన్నారనీ, ఆ తరువాత ఆయన వైఖరిలో మార్పువచ్చినదనీ, ఆ తరువాత పార్టీపోలియోన్నిటిని పదులుకోవలసిందిగా తనను ముఖ్యమంత్రి అడిగారనీ, అందుకు తాను నిరాకరించగా నేను లేకుండా మంత్రివర్గము పునర్నిర్మాణంచేయబడుతుందని ముఖ్యమంత్రి చెప్పారనీ శ్రీ చాకో ప్రకటించారు.

పోలీస్ అధికారులకు శిక్షలు, జరిమానాలు

మోదనించ్ దొంగతనం కేసులో విధింపు

పోలూరూర్, ఫిబ్రవరి 11: మోదనించ్ దొంగతనం కేసులో పోలూరూర్ సెషన్స్‌జడ్జి శ్రీ ఎస్. కె. వాలి ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుకు, ఇద్దరు ఎస్-ఇన్‌స్పెక్టర్లకు, ఒక మాజీ శాసనసభ్యునికి, ఒక సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్‌కు జైలు శిక్షలు, జరిమానాలు విధించారు.

ఈ కేసులో మొత్తం 11 మందికి శిక్షలు పడ్డాయి. వీరిలో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శంకర్ పరిశ్చంద్రరావోట్, సబ్ ఇన్‌స్పెక్టర్లు శంకర్ పాండురంగ్‌పాటిల్, మాధవ్‌కిషన్‌జీ, సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ మక్ బాల్‌సింగ్ ఎస్. ఎల్. ఏ. బాబూరావు బాబీరావ్ పాటిల్‌లు వున్నారు.

ప్రాసిక్యూషన్ కథ ఈ విధంగా వుంది: 1961 లో మధ్య తాలూకాకు చెందిన మోదనించ్ గ్రామంలో కాంతిబాల్‌షా అనే వర్తకుని ఇంట్లో దొంగతనం జరిగింది. నగలు, నగదు పోయినాయి. పోయినసొమ్ము దాదాపు రు. 2 లక్షల విలువగలది. ఈదొంగతనంపై దర్యాప్తు శంకర్‌రావోట్‌కు అప్పగించబడింది. ఆ తర్వాత కాంతిలాల్. దర్యాప్తు మందగిస్తూ సాగుతోందని ఫిర్యాదుచేశాడు. అప్పుడు పూనా డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ బి. ఆర్. పోసాయిడికి దర్యాప్తు అప్పగించబడింది.

ఈ కేసులో తోరట్‌తో సహా పోలీసు ఉద్యోగులు, బాబూరావు పాటిల్‌కు సంబంధం వున్నదని, దొంగసొమ్మును వారు పుచ్చుకున్నారని సెషన్స్‌జడ్జి తమ తీర్పులో ఉన్నారు.

తోరట్‌కు, బాబూరావ్ పాటిల్‌కు ఒరో మూడేళ్లు కఠినకారావాసం, రెండేసివేల జరిమానా శిక్షగా విధించడం జరిగింది.

నాల్గవ ప్రణాళికలో సూనె ఉత్పత్తి లక్ష్యం

కబీర్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: నాల్గవ ప్రణాళికలో 3 కోట్ల టన్నుల సూనెను శుద్ధిచేసేశక్తి సంపాయించుకునేందుకు, 100-150 లక్షల టన్నుల క్రూడాయిలును ఉత్పత్తి చేసేందుకు తాత్కాలికమైన చర్యలు నిర్ణయింపబడినట్లు పెట్రోలియం, రసాయన మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు ఇచ్చట వెల్లడించారు.

మూడవప్రణాళిక అంతానికి 40 లక్షల టన్నుల సూనె దేశంలో ఉత్పత్తి అవుతుందని అంచనాఅని, అయితే ఇప్పుడు ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచడానికి కృషి జరుగుతున్నదని గూడా అయన చెప్పారు.

పశ్చిమ ఆసియా దేశాలలో భారతదేశం సూనె అన్వేషణ చెయ్యడానికి మంతనాలు జరుగుతున్నట్లు గూడా శ్రీ కబీర్ పేర్కొన్నారు.

కస్తూరిబా వర్ధంతి: ప్రత్యేక తపాలాబిళ్ళ

ఫిబ్రవరి 22 న విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: శ్రీమతి కస్తూరిబాగాంధీ 20 వ వర్ధంతి సందర్భంలో తంతి, తపాలాశాఖ ఫిబ్రవరి 22 వ తేదీన 15 న. పై. ప్రత్యేక తపాలాబిళ్ళను విడుదల చేస్తున్నది.

ఫిబ్రవరి 22 వ తేదీన అహ్మదాబాదులోని సబర్మతీ ఆశ్రమంలో తంతి తపాలాశాఖ ప్రత్యేకోత్సవం జరుగుతుంది. శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రత్యేక తపాలాబిళ్ళను లాంఛనంగా విడుదలచేస్తారు. సుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షత వహిస్తారు. కేంద్ర తంతి, తపాలాశాఖమంత్రి శ్రీ అశోక్ కె. సేన్‌కూడా ఇందులో పాల్గొంటారు.

సంఘసంక్షేమంపై తక్కువ వ్యయం

ముఖ్యమంత్రి ఆందోళన: రాజధానిలో శిశుసంక్షేమమండలి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16:

ప్రణాళికలక్రింద జరిగేపనులపై పెడుతున్న పెట్టుబడికి, సాంఘిక సంక్షేమకార్యక్రమాలపై జరుగుతున్న ఖర్చుకు పోలిక, దాంతన లేకుండావుంటున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆందోళన వ్యక్తమచేశారు.

శిశుసంక్షేమ సమస్య ప్రధానస్థానంలో పరిష్కారమవుతుందనీ, పెద్దపనులనీ, అధికారులందరూ మనసిపెట్టి పనిచేయాలనీ సూచించారు.

నిన్న సాయంత్రం జరిగిన రాష్ట్ర శిశుసంక్షేమమండలి వార్షిక సమావేశము ఆఖరు రోజు సభలో మాట్లాడుతూ పిల్లలకు పుష్టి నిచ్చే ఆహారమువిషయమై ప్రధానసహకారం, పట్టణాలలోని పిల్లలకు లభిస్తున్న సౌకర్యాలు పల్లెలోనివారికికూడా లభింపజేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

అయిదుసంవత్సరాల జనాభాగల ప్రత్యేగామానికి పాఠశాలను ఏర్పాటు చేస్తున్నందుకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును ముఖ్యమంత్రి అభినందించారు.

డాక్టరు బి. హెచ్. మెహతా, డా. పి. గోపాల్ శిశు సంక్షేమానికి సంబంధించి ప్రత్యేక వ్యాసాలను చదివారు.

శ్రీమతి పుష్పమెహతా వందనసమర్పణ చేశారు.

ప్రణాళికాసంఘం తాలూకు పరిశోధనా కార్యక్రమాల సంఘాలు, విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలు శిశుసంక్షేమం, శిశువిద్య: అభివృద్ధిగూర్చి ఎక్కువశ్రద్ధ తీసుకోవాలని నిన్నటితో ఇక్కడ ముగిసిన సదస్సులో సూచించారు.

శిశు సంక్షేమమునకు సంబంధించి సదస్సు చేసిన సూచనలను న్యాయప్రణాళికలో చేర్చించే నిమిత్తము అధికారులతో సంప్రదించుటకు మండలికి అధికారము ఇచ్చారు.

కేంద్రపాలిత ప్రాంతాలలో ఆమల్లోవున్న పిల్లల చట్టములోని మరికొన్నిచోటనూ, ఇతర రకమైన శాసనము చేస్తే బాగుంటుందని రాష్ట్రాలకు సూచించారు.

గవర్నర్ అభినందన

కటాంచేరులోజరుగ్రప్రదముగాప్రయోగాత్మక పథకమును అమలు జరుపుతున్నందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ జీజీగోష్ ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ మండలిని అభినందించారు. సంవత్సరాంతరబడి విరమించిన కృషి ఫలితముగా శిశుసంక్షేమ పథకాల ఫలితాలు ప్రోత్సహపరుతున్నాయని గవర్నరు అన్నారు.

గవర్నరు ఇవాళ ఉదయం జూబ్లీహిల్లో భారత శిశుసంక్షేమ మండలి 14 వ వార్షిక సమావేశమును ప్రారంభించారు.

ప్రారంభములో గవర్నరు మండలి సభ్యులతోనూ రాజకుమారి అమృతకౌర్ మృదులకి సంతాపముతెలిపి శిశుసంక్షేమమునకు ఆమెచేసిన కృషిని అభినందించారు.

గవర్నరు ఇలా చెప్పారు: "మండలి సభలు, సమావేశాలు, సదస్సులద్వారా వివిధ సమస్యలను చెల్లడి చేస్తూనేవుంది. స్వయంగానో లేదా నాప్రతినిధి మండలి ద్వారానో శిశుసంక్షేమమునకు అనేకరకాల సేవలను, పబులిక్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారు. జనాభాలో 16 సంవత్సరాలలో వుపయుక్తపిల్లల కుటుంబం దించిన ఈ సమస్యలు ఉత్పన్నమైనాయి. వేటి పిల్లలే రేపటిపౌరులు, అందువలన మనబాలలు బాధ్యతలను స్వీకరించుటకు అర్హులు గా తయారుచేయవలసివుంది. బాలలకోసము ఉద్దేశించిన పథకాలు చిన్నవైనా, పెద్దవైనా నిర్దుష్టమైన కార్యక్రమము సమిష్టికృషి అవసరం. అందుకు ఒకజాతీయ విధానము, కార్యక్రమము వుండాలి."

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్వాగతము చెప్పారు. శ్రీ రాధారమణ్ అధ్యక్షోపన్యాసములో శిశుసంక్షేమ వ్యవహారమునకు పార్లమెంటరీసంఘం ఏర్పాటు చేయవలసినదనియు సూచించాడన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీమతి పుష్పా మెహతా వార్షిక నివేదికను సమర్పించారు. తృతీయ ప్రణాళికాంతమునకు 17 రాష్ట్రాలలో తాలూకా సమీప శిక్షణ కేంద్రాలను ప్రారంభించడానికి రు 30 లక్షల వ్యయమను ఒకటి విద్యామంత్రిత్వశాఖ ముందుపుచ్చుట్టు, చెప్పారు. ఎడ్వాన్స్ హోటల్‌బాటన్ స్మారక నిధిసంఘం సంతో అదనముగా రు 20 వేల నిధులను లభించినట్లు తెలియజేశారు.

శ్రీమతి కిట్టెల్ శివరావు వందన సమర్పణ చేశారు.

శిశుసంక్షేమానికి ఎక్కువగా ధనం

పి. వి. జి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 15: శిశుసంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువగా ధనము కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు కోరారు ఈవని నాల్గవ ప్రణాళికలో జరుగు గణదేశాభివృద్ధి అయన వెల్లడించారు.

తృతీయ ప్రణాళికలో రు 3 కోట్లు కేటాయించినట్లు, శిశు సంక్షేమ కార్యక్రమాలకు ప్రణాళికా సంఘంవారు గట్టి వర్తలు తీసుకుంటున్నట్లు శిశుసంక్షేమమండలి వార్షిక సమావేశానికి వచ్చిన వారికి స్వాగతము చెప్పుతూ శ్రీరాజు తెలియజేశారు.

1965 ప్రైజ్ బాండ్లు: మార్చి 2 న 'డ్రా'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 :—1964 మార్చి 2 న జరుగుతున్న 15 వ క్వార్టర్లీ 'డ్రా'లో పాల్గొనటానికి 45 వరుసల ప్రైజ్ బాండ్లు అర్హమైనవి ఉన్నట్లు అధికార రీత్యా జారీ చేయబడిన ఒక ప్రకటన పేర్కొన్నది.

ఈ వరుసలు:

రు 100 విలువగలవి: ఏ, బ్యులి, సి, డి, ఇ, ఎఫ్, జి, హెచ్, జె. కె. ఎల్, ఎమ్, ఎన్, క్యూ, ఆర్, ఎస్, టి. యు, వి, డబ్లియు.

రు 5 విలువగలవి: వివి, ఎబి, ఎసి, ఎడి, ఎఇ, ఎఎఫ్, ఎజి, ఎహెచ్, ఎజె, ఎకె, ఎల్, ఎఎమ్, ఎన్, ఎసి, ఎక్యు, ఎఆర్, ఎఎస్, ఎటి, ఎయు, ఎవి, ఎడబ్లియు, ఎఎక్స్ ఎవై, ఎజెడ్, బివి.

బొంబాయి, కలకత్తా, మదరాసు, బెంగుళూరు, నాగపూర్, న్యూఢిల్లీ—యీ ఆరు కేంద్రాల్లోను స్థానిక సంఘాల పర్యవేక్షణలో యీ 'డ్రా' జరుగుతుంది.

గవర్నర్ అభినందన

కటాంచేరులోజరుగ్రప్రదముగాప్రయోగాత్మక పథకమును అమలు జరుపుతున్నందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ జీజీగోష్ ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ మండలిని అభినందించారు. సంవత్సరాంతరబడి విరమించిన కృషి ఫలితముగా శిశుసంక్షేమ పథకాల ఫలితాలు ప్రోత్సహపరుతున్నాయని గవర్నరు అన్నారు.

గవర్నరు ఇవాళ ఉదయం జూబ్లీహిల్లో భారత శిశుసంక్షేమ మండలి 14 వ వార్షిక సమావేశమును ప్రారంభించారు.

ప్రారంభములో గవర్నరు మండలి సభ్యులతోనూ రాజకుమారి అమృతకౌర్ మృదులకి సంతాపముతెలిపి శిశుసంక్షేమమునకు ఆమెచేసిన కృషిని అభినందించారు.

గవర్నరు ఇలా చెప్పారు: "మండలి సభలు, సమావేశాలు, సదస్సులద్వారా వివిధ సమస్యలను చెల్లడి చేస్తూనేవుంది. స్వయంగానో లేదా నాప్రతినిధి మండలి ద్వారానో శిశుసంక్షేమమునకు అనేకరకాల సేవలను, పబులిక్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారు. జనాభాలో 16 సంవత్సరాలలో వుపయుక్తపిల్లల కుటుంబం దించిన ఈ సమస్యలు ఉత్పన్నమైనాయి. వేటి పిల్లలే రేపటిపౌరులు, అందువలన మనబాలలు బాధ్యతలను స్వీకరించుటకు అర్హులు గా తయారుచేయవలసివుంది. బాలలకోసము ఉద్దేశించిన పథకాలు చిన్నవైనా, పెద్దవైనా నిర్దుష్టమైన కార్యక్రమము సమిష్టికృషి అవసరం. అందుకు ఒకజాతీయ విధానము, కార్యక్రమము వుండాలి."

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్వాగతము చెప్పారు. శ్రీ రాధారమణ్ అధ్యక్షోపన్యాసములో శిశుసంక్షేమ వ్యవహారమునకు పార్లమెంటరీసంఘం ఏర్పాటు చేయవలసినదనియు సూచించాడన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీమతి పుష్పా మెహతా వార్షిక నివేదికను సమర్పించారు. తృతీయ ప్రణాళికాంతమునకు 17 రాష్ట్రాలలో తాలూకా సమీప శిక్షణ కేంద్రాలను ప్రారంభించడానికి రు 30 లక్షల వ్యయమను ఒకటి విద్యామంత్రిత్వశాఖ ముందుపుచ్చుట్టు, చెప్పారు. ఎడ్వాన్స్ హోటల్‌బాటన్ స్మారక నిధిసంఘం సంతో అదనముగా రు 20 వేల నిధులను లభించినట్లు తెలియజేశారు.

శ్రీమతి కిట్టెల్ శివరావు వందన సమర్పణ చేశారు.

శిశుసంక్షేమానికి ఎక్కువగా ధనం

పి. వి. జి. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 15: శిశుసంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువగా ధనము కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు కోరారు ఈవని నాల్గవ ప్రణాళికలో జరుగు గణదేశాభివృద్ధి అయన వెల్లడించారు.

తృతీయ ప్రణాళికలో రు 3 కోట్లు కేటాయించినట్లు, శిశు సంక్షేమ కార్యక్రమాలకు ప్రణాళికా సంఘంవారు గట్టి వర్తలు తీసుకుంటున్నట్లు శిశుసంక్షేమమండలి వార్షిక సమావేశానికి వచ్చిన వారికి స్వాగతము చెప్పుతూ శ్రీరాజు తెలియజేశారు.

1965 ప్రైజ్ బాండ్లు: మార్చి 2 న 'డ్రా'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 :—1964 మార్చి 2 న జరుగుతున్న 15 వ క్వార్టర్లీ 'డ్రా'లో పాల్గొనటానికి 45 వరుసల ప్రైజ్ బాండ్లు అర్హమైనవి ఉన్నట్లు అధికార రీత్యా జారీ చేయబడి

కోరమాండల్ ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ

ప్రైవేటురంగంలో పారిశ్రామిక అభివృద్ధికి నిదర్శనం

మద్రాస్, ఫిబ్రవరి 14: విశాఖపట్నంలో త్వరలో వేడు 33 కోట్లు ఖర్చుఅయ్యే బ్రహ్మాండమైన ఎరువుల కర్మాగారము ఏర్పడనున్నది.

ఒకటి రెండు నెలల్లో పబ్లిక్ కంపెనీ ఏర్పడగలదని, ఆ తరువాత కర్మాగార నిర్మాణం ప్రారంభము కాగలదని కోరమాండల్ ఫర్టిలైజర్స్ ప్రయివేటు లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ జాన్ కె. జాన్ నిన్నసాయంత్రం పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఇ. ఐ. డి. పారీ, కాలిఫోర్నియా కెమికల్సు, ఇంటర్నేషనల్ మినరల్సు అండ్ కెమికల్సు కార్పొరేషన్‌లకంటె విశాఖపట్నంలో ఏర్పాటు చేసే ఈ పరిశ్రమకు గూర్చిన వివరాలను శ్రీ జాన్ ఇలా తెలియజేశారు.

"కొరమాండల్ ఫర్టిలైజర్సు లిమిటెడ్ విశాఖపట్నంలో రసాయనిక ఎరువుల కర్మాగారమును స్థాపించి, నిర్వహిస్తుంది. ఈ కర్మాగార నిర్మాణము ఆదినుండి ఉత్పత్తి ప్రారంభ మయ్యేవరకు అనుభవముగల ఇంజినీర్ల పర్యవేక్షణక్రింద జరుగుతుంది.

అధికోత్పత్తిద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు, భారత దేశమునకు ఒక కొత్త పరిశ్రమను నిర్మించుటకు, భారత దేశానికి కావలసిన ఎరువులు భారత్‌లో తయారు చేయుటకుగాను కొరమాండల్ ఫర్టిలైజర్సు నిర్మించింది. శ్రమలో భాగస్వాములుగావున్న వారందరికీ చెప్పి. ఈ పరిశ్రమలో 150 సంవత్సరాల అనుభవమువుంది.

తృతీయ ప్రణాళికలోచేరిన ఈ కర్మాగారములో 365000 మెట్రిక్ టన్నుల అమోనియా ఫాస్ఫేట్, 16,500 మెట్రిక్‌టన్నుల యూరియా తయారు అవుతుంది. ఈ ఎరువులను 'క్రోమార్', అనే వ్యాపార నామంతో విక్రయించబడుతాయి. ఈ పరిశ్రమ స్థాపన ఫలితముగా రు. 10,50,00,000 ల విదేశీ ద్రవ్యము కలిసివస్తుంది.

అంతేగాక దీనివలన ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద పారిశ్రామిక వికాసమేగాక, విశాఖపట్నం రేవుకూడా వృద్ధి అవుతుంది. 700 మందికి పని అభివృద్ధిచేసి, వీరిలో చాలామందికి పాంకేతికశిక్షణ ఇస్తారు.

కర్మాగారము నిర్మాణమునకు సుమారుగా 3500 మంది రెండు సంవత్సరాలు పని చేస్తారు.

కొరమాండల్ ఫర్టిలైజర్సు పెట్టుబడిలో 53% భారతీయుల చేతుల్లోను 47% అమెరికన్ భాగస్వాముల చేతుల్లోవుండగలదు. డైరెక్టర్లలో భారతీయులు, అమెరికనులు సరిసమానముగా వుంటారు. కంపెనీ నిర్వహణ మేనేజింగ్ డైరెక్టరుద్వారా జరుగుతుంది.

వాటాధనము, దీర్ఘకాల అప్పుద్వారా ధనము సమకూర్చబడగలదు. వాటాలను జపానిక్, పారీ, కాల్టెక్స్, ఐ. యం. సి. కి విక్రయిస్తారు. భారతీయ ప్రజలకు ఇంతవరకు లభించినంత పెద్దమొత్తములో అమెరికామండి రెండు ఋణాలు లభించాయి. ఎగుమతి దిగుమతి బ్యాంకునుండి 27 మిలియను డాలర్లు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుండి రు. 8,50,00,000 లు లభిస్తున్నాయి.

కార్పొరేషన్ కార్యాలయము, మార్కెటింగ్ వ్యవస్థ హైదరాబాద్‌లో వుంటుంది. కర్మాగారము విశాఖపట్నం రేవు ప్రాంతములో వుంటుంది. రేవు అధికారులు 400 యకరాల స్థలం కవులకు ఇచ్చారు.

ప్రభుత్వానికి సమాధానము ఇస్తూ పబ్లిక్ కంపెనీ ఏర్పడి అనంతరము 30 నెలల్లో కర్మాగారములో వుత్పత్తి ప్రారంభమౌతుందని శ్రీ జాన్ తెలియజేశారు.

రవాణా సౌకర్యాలు, ముడిపదార్థములభ్యము, విక్రయ ఉపకరణాలు పుష్కలంగా వున్నందున కర్మాగారమును విశాఖపట్నంలో ఏర్పాటుచేయాలని నిశ్చయించినట్లు ఆయన చెప్పారు.

కొరమాండల్ 'క్రోమర్' ఎరువులు విక్రయం ఇ. ఐ. డి. ప్యారీ లిమిటెడ్ ద్వారా జరుగుతుంది. ప్రస్తుతము కొరమాండల్ ఫర్టిలైజర్సు (ప్రైవేట్) లిమిటెడ్ జేవన్ దీప్, పార్క్‌మోటుపీడి, న్యూఢిల్లీలోవుంది.

బూధర్ యల్. పవెల్

కొరమాండల్ ఫర్టిలైజర్సు లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టరుగా నియుక్తులుగా నున్న శ్రీ బూధర్ యల్. పవెల్ కాలిఫోర్నియా స్టాండర్డు ఆయిల్ కంపెనీలో 16 సంవత్సరాల పాంకేతిక, పరిపాలనానుభవముతో వస్తున్నారు. ఈయన 1948 లో టెక్సాస్‌లోని స్టాండర్డు కంపెనీ అనుబంధ సంస్థలో చేరారు. ప్రారంభదశలో అక్కడ అన్వేషణ ఉత్పత్తి విభాగాలలో భూ భౌతిక శాస్త్రములో పనిచేశారు.

1953 లో టెక్సాస్ స్టాండర్డు హ్యూస్టన్ కార్యాలయంలో యాజమాన్య సిబ్బందిలో చేరి అన్వేషణ, ఉత్పత్తి కార్యక్రమాలను పర్యవేక్షించారు. రెండు సంవత్సరాల అనంతరం కాలిఫోర్నియా స్టాండర్డు, విమర్శన విభాగములో కంట్రోలరు సిబ్బంది క్రింద శాస్త్రవిశ్లేషకులు బదిలీ అయ్యారు. అనేక సంవత్సరాలు అయిన తరువాత అసిస్టెంటు మేనేజర అనిపించుకొని 1963 లో ఇంజినీరింగ్ సలహాదారుగా కార్పొరేషన్ సిబ్బందిలో చేరారు. లాటిన్ అమెరికాలో స్టాండర్డు సాగించిన త్రవ్వకాలకు సలహాదారుగా చేరారు.

శ్రీ పవెల్ వ్యవస్థానము డీక్లహోమాలో పాల్స్ లోయ. డీక్లహోమా విశ్వవిద్యాలయం పట్టభద్రుడు. భౌతికశాస్త్రములో బి. యస్. డిగ్రీ ఉంది. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో నావికాదళములో అమెరికా నౌకాదళముతో పనిచేశారు.

జె. క్యు. కోప్

కొరమాండల్ ఫర్టిలైజర్సు ప్రవేట్ లిమిటెడ్ డైరెక్టరు, కాలిఫోర్నియా స్టాండర్డు ఆయిల్ కంపెనీకి అనుబంధ సంస్థ అయిన కాలిఫోర్నియా కెమికల్ కంపెనీ ఉపాధ్యక్షులు అయిన శ్రీ జె. క్యు. కోప్ కాలిఫోర్నియా పరిశోధనాసంస్థ తరపున కెమికల్సు పరిశోధన, అభివృద్ధికి సంబంధించి ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. స్టాండర్డు (కాలిఫోర్నియా)లో 1931 లో ఇంజినీరింగ్ శాఖలో బిట్టెల ప్రవీణుడుగా చేరారు. దరిమిలా ప్రాసెస్, సమూనాల ప్రవీణుడుగా కాలిఫోర్నియా పరిశోధన, అభివృద్ధి కార్పొరేషన్‌కు మారారు. అక్కడ ప్రాసెస్ ఇంజినీరింగ్ అభివృద్ధి పరిశోధనశాలకు గ్రూపు సూపర్‌వైజర్, డివిజన్ సూపర్‌వైజర్ అయ్యారు. 1949 లో కాలిఫోర్నియా స్టాండర్డు కార్పొరేషన్ చీఫ్ ఇంజినీరు అయ్యారు. ఒక సంవత్సరము అనంతరం స్టాండర్డు వారి అణుశక్తి పరిశోధనాశాల ఉపాధ్యక్షులవటుకు లివర్‌మోర్ వెళ్లారు.

1954 లో కెమికల్సు పరిశోధన, అభివృద్ధి మేనేజరుగా కాలిఫోర్నియాకు తిరిగి వచ్చారు. 1958 లో కెమికల్స్ పరిశోధన, పాంకేతిక సేవలకు ఉపాధ్యక్షులయ్యారు. ప్రస్తుత హోదాలో శ్రీ కోప్ ఇంగ్లండు, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, స్కాట్‌లండ్, జపాన్, ఇప్పుడు భారతదేశములో కార్బైడు సమీప్య సంస్థల సమన్వయమునకు పూనుకొని పనిచేస్తున్నారు.

లాస్టింటన్ (మిస్సౌరి) వాసి అయిన శ్రీకోప్ మిస్సౌరిపెట్టు పాంకేతిక సంస్థనుండి యం. ఎస్. ఎస్. పి. డి. డిగ్రీలను, మిస్సౌరిలోని విలియం జెవెల్ కాలేజీనుండి డిగ్రీ తీసుకున్నారు.

ఛార్లెస్ ఎస్. డెన్నిసన్

ఇంటర్నేషనల్ మినరల్సు అండ్ కెమికల్సు కార్పొరేషన్‌లో చేరుటకు పూర్వము శ్రీ డెన్నిసన్ విల్లిస్ ఓవర్లాండ్ మోటార్సు లిమిటెడ్‌లో కీలక ఉద్యోగము చేశారు. ఓలిన్ మతీసన్‌లిమిటెడ్, ఇ. ఆర్. స్క్విబ్ (లండన్) మేనేజింగ్ డైరెక్టరుగాను, విన్సర్ ఎక్స్‌పోర్టు కంపెనీ (డిట్రాయిట్) ఉపాధ్యక్షుడుగాను పనిచేశారు. జనరల్ మోటార్సు ఓవర్‌సీస్ ఆపరేషన్సు, యు. ఎస్. స్టీల్ ఎక్స్‌పోర్టు కార్పొరేషన్‌లో కూడా పని చేశారు.

శ్రీ డెన్నిసన్ ఐ. యమ్. సి. కి అధ్యక్షుడు, డైరెక్టరుగాను, ఒక్లైబా డాకర్, పెనిగల్ డైరెక్టరుగాను ఉన్నారు. అంతర్జాతీయ ఆహార వ్యవసాయసంస్థ ఎరువుల కార్యక్రమం, పారిశ్రామిక సలహా బృందము సభ్యులుగా ఉన్నారు. అంతర్జాతీయ మూవర్ ఫ్రేట్ ఉత్పత్తిదార్ల సంఘం డైరెక్టరు.

శ్రీ డెన్నిసన్ న్యూయార్కు నగరము, మాంటిసిడియో, బ్యునైర్సు కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్కు విశ్వవిద్యాలయాలలోని విద్యాభ్యాసము చేశారు. రెండవ ప్రపంచ యుద్ధములో యూరప్ రంగములో అమెరికా సైన్యములో పనిచేశారు.

జాన్ కె. జాన్

28 సంవత్సరాలనుండి పారీ కంపెనీలో వున్న శ్రీ జాన్ జీవితమును చిన్న ఉద్యోగముతో ప్రారంభించారు. సంస్థ ఎరువుల విభాగము అభివృద్ధికి చాలా కృషి చేశారు. ఇ. ఇ. డి. పారీ లిమిటెడ్ బోర్డు సభ్యులు అవటానికి పూర్వం కొంతకాలము పారీ అండ్ కంపెనీ చైర్మన్‌గా పనిచేశారు. ఇంకా అనేక కంపెనీలలో వీరు డైరెక్టరుగా ఉన్నారు. ఎరువుల పరిశ్రమలో ప్రముఖులైన శ్రీ జాన్ భారత ఫర్టిలైజరు సంఘం అధ్యక్షులుగాను, ఇండియన్ పొటాష్ సప్లయి ఏజన్సీ చైర్మన్‌గా పని చేశారు. ఎరువుల ఉత్పత్తి, విక్రయ మార్గాలను పరిశీలించుటకు యూరప్, ఇంగ్లండ్, అమెరికాలలో విస్తృతముగా పర్యటించారు. అంతర్జాతీయ మూవర్ ఫ్రేట్ సంఘం సభ్యులు.

ప్రతి పంట విస్తరణ పథకం ప్రయోజనాలు

డా॥ సిక్కా వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 9- కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖ అదనపు కమీషనరు డా. ఎస్. ఎం. సిక్కా వేడిక్కడ పత్రికా విలేఖరులకు ప్రతిపంట విస్తరణపథకం ప్రయోజనాలను వివరిస్తూ యిలా చెప్పారు:

"ఈ పథకంవల్ల రైతులు మొదటి పంటగా పరిపండించుకోవడమేగాకుండా రెండవ పంటగా ప్రతి పండించటమువల్ల ఎకరానికి రు 500 లు సంపాదించుకోగల్గుతారు. ఈ ప్రతిపంటకు 5 నెలలు మాత్రమే పడుతుంది. అంతేగాకుండా పంట మార్పువల్ల పైర్లకు 'చీడ' ధారించబడుతుంది. ప్రతి ఆకురాలి, ఆతరువాత పెట్టే పరిపంటకు ఎరువుగా పనిచేస్తుంది. నామమాత్రంగా ఎకరాకు 1 రూపాయి చొప్పున తీసుకొని ప్రతి పైరుకు విమానంద్వారా మందు వల్లడము, నామమాత్రపు ధరకు నూనె విత్తులు సప్లయి చేయడము, విత్తనాల కొనుగోలుకు "క్రెంటాల్"కు 9 రూపాయల చొప్పున సబ్సిడియిచ్చే పథకాన్నికూడా భారత ప్రభుత్వము ప్రారంభించినది. ఒకవేళకా వరి పైరుకు కావలసిన నీరు 3 ఎకరాల ప్రతి పంటకు సరిపోతుంది. గనుక వీటిపొదుపుల సమస్యవుండదు"

"సాలువరి 60 లక్షల బేళ్ల ప్రతి దేశానికి ఆవసరము. పాట్నీమిల ప్రతి (షార్ట్ స్టేపుల్) విషయంలో దేశం దాదాపు స్వయం సమృద్ధంగానే వున్నది. ఈ విడాది మనదేశం 10 లక్షల బేళ్లు పాడిపు పిమిల ప్రతి (లాంగ్‌స్టేపుల్) దిగుమతి చేసుకున్నది. ఈ 10 లక్షల బేళ్ల ప్రతి విలువ సుమారు రు 60 కోట్లు. ఇందులో 3 లక్షల బేళ్లు అమెరికానుండి, తక్కినది ఈజిప్టు, సూడాన్‌లనుండి దిగుమతి చేసుకోవడమైనది. ఇదిగాక, పి. ఎల్ 480 క్రింద 3-4 లక్షల బేళ్ల ప్రతి ని దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

10 సంవత్సరాలకు పూర్వము రాష్ట్రంలోని తంజావూరుజిల్లాలో 5 వేల ఎకరాలలో ప్రతి పంట విస్తరణ పథకాన్ని అమలుజరుపగా విజయమైనది. ఇందుకు కారణము మార్కెటింగ్, ఇరిగేషన్ వసతులకొరత కాని ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి సమస్యేదీలేదు. పంటకాల్వలే గాకుండామెట్టపొలములో 'బిల్టర్‌పాయింట్స్'ను కూడా ప్రతి సారుకు ఆంధ్రప్రదేశ్‌లో చాలా విజయవంతముగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ఈ ప్రాంతాలలోని రైతులు రసాయనికపు ఎరువులు, క్రిమినాశక మందులు ఎక్కువగా వాడేవారు ఇది చాలా మంచిమాటగ.

పామర్రు ప్రాంతంలో ఒకరికి రు ఇదివర కెప్పుడూ ప్రతిపంట పెట్టుకపోయినప్పటికీ ఈ విడాది 16 ఎకరాలో ప్రతి పంట పెట్టారు. ఎందుకంటే మంచిదాయము వస్తుంది. నష్టమొచ్చేపరిస్థితులు తక్కువ."

ఇండోనీషియా రాయబారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: భారత్‌లో ఇండోనీషియా రాయబారిగా నియమితులైన శ్రీ సుష్కాదేవుడాస్త్రిపతి పనులుచూస్తున్న జనరల్ డా. హాస్పేస్‌కు తమ అధికార పత్రాలను సమర్పించారు.

జాన్ కె. జాన్

విశ్వవిద్యాలయాలలో ప్రవేశం తగ్గించాలి

సాంకేతిక, వృత్తి, శిక్షణ కేంద్రాల అవశ్యకత: రామస్వామి అయ్యరు సూచన

కలకత్తా, ఫిబ్రవరి 13: విద్యావంతులలో నిరుద్యోగమే ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న నందిగ్ధ స్థితికి కారణమని అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సర్ సి. పి. రామస్వామి అయ్యరు నేడు కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ ప్రసంగంగావిస్తూ చెప్పారు.

"విశ్వ విద్యాలయాలలో ప్రవేశానికి రద్దీ ఎక్కువయింది. లాభసాటి వృత్తి, ఉద్యోగాల సాధనకు విశ్వవిద్యాలయ విద్య మాత్రమే పరిష్కారమని అంతా భావించడంలో ఈ పరిస్థితి ఎక్కువయింది. పూర్వం ప్రయివేటు కంపెనీలేమ, ప్రభుత్వంలోనో ఉద్యోగాల కోసం ఈ విద్యను అసరాగా తీసుకునేవారు. కాని ఇప్పుడు సాంకేతిక-ఇంజనీరింగు కోర్సులు కూడా బాగా చేర్పడంవల్ల సమస్యను కొంతవరకు మాత్రమే పరిష్కరించే ప్రయత్నం జరిగింది. టెక్నాలజీ పగి రా చదివినవారు మంచి ఉద్యోగాలు సంపాదించుకోగ, సాధారణ పట్టభద్రుడు డిగ్రీ పుచ్చుకోగానే ఏం చేయాలో తోచక తికమకపడుతున్నారు"

"ఒకవైపు డాక్టర్లు, ఉపాధ్యాయులు చాలినంతమంది లేరు. మరోవైపు సాంకేతిక సంస్థలలో ప్రవేశం దొరకని పట్టభద్రులు చాలామంది నిరుద్యోగులుగా తయారవుతున్నారు గత 15 ఏండ్లలో ఉద్యోగ సాధక కేంద్రాలవద్ద నమోదుకాబడిన విద్యావంతుల సంఖ్యచూస్తే చాలా శోచనీయమయిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తొమ్మిది. 1947 లో వీరి సంఖ్య 87 వేలుకాగా 1963 మొదటి అర్ధభాగంలోనే 780 వేలు అయికూర్చుంది"

"పట్టభద్రులలో నిరుద్యోగులసంఖ్య పశ్చిమ బెంగాల్లో చాలా ఎక్కువని తేలింది. అక్కడ 15 శాతంకాగా మద్రాసులో 6.6 శాతంవున్నది. కనుక మామూలు విశ్వవిద్యాలయాలలో ప్రవేశం భాగా తగ్గించి, సాంకేతిక వృత్తిశిక్షణ, టెక్నాలజికల్, కేంద్రాలు విరివిగా ప్రారంభించి ఉపాధిమార్గాలను విస్తృతం చేయనివిషయంలో పరిస్థితి త్వరలో చేయిదాటిపోగల ప్రమాదంవున్నట్లు కనపిస్తున్నది."

అధికారం, హోదా ఆశించని త్యాగమూర్తి

కీ॥ శే॥ సరోజినినాయుడుకు టి. టి. కె. జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 :- అధికారాన్ని, హోదాను, ఆశించకుండా కష్టనష్టాలకోర్చి త్యాగాలుగావించిన ఉత్తమ దేశభక్తులకోవకు చెందినవారిలో శ్రీమతి సరోజినినాయుడు ఒకరని అర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు ఆమె స్మారకసిద్ధాంగా తంతి తపాలాశాఖా రాసిన 15 న. పై. ప్రత్యేక తపాలబిళ్ళలను విడుదలచేస్తూ జోహారు అర్పించారు. "స్వాతంత్ర్య పోరాటం ముగిసింది... శాంతిపోరాటం ప్రారంభమయింది" అంటూ ఆమె 1947 ఆగస్టు 15 న చేసిన రేడియో ప్రసంగాన్ని పేర్కొన్నారు

తంతి-తపాల శాఖామంత్రి శ్రీ ఎ కె. సేన్ మాట్లాడుతూ అత్యంత ప్రతిభా సంపన్నులలో ఆమె ఒకరిని ప్రశంసించారు మహిళలలో ఆమె చిరస్మరణీయురాలన్నారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తమకు ఆమెతో కాలేజి విద్య రోజులనుంచి పరిచయాన్ని వివరించారు.

తాత్కాలిక రాష్ట్రపతి శ్రీజకీర్‌హుస్సేన్ ఒక సందేశంలో శ్రీమతి నాయుడుకు భారత స్వాతంత్ర్యపోరాట చరిత్రలో గౌరవ స్థానమున్నదని తెలిపారు. లక్ష్యసాధనకు ఆమె తన కవితా, సాహితి, ప్రతిభను సర్వవిధాలా వినియోగించిందని పేర్కొన్నారు.

శ్రీ ఎస్. సుబ్బారావుకు విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 6.: శ్రీ ఎస్. ఈశ్వరరావు, గుడివాడ ఎస్ సి. ఎస్. మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలు హెడ్మాస్టర్‌గా నియమితులైన సందర్భంగా వారికి పాఠశాల ఉపాధ్యాయ సంఘంవారు విందు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. రాజబాబయ్య అధ్యక్షత వహించారు.

ఈయనకుముందు పాటశాల హెడ్మాస్టర్‌గావున్న శ్రీ యు. సుందరరావు కూడా విందుకు హాజరైనారు. హెడ్మాస్టర్లుగా పదవీ విరమణ చేసిన శ్రీ ఎన్ సత్యనారాయణమూర్తి, శ్రీ డి. గోపాల కృష్ణమూర్తిగార్లు మాట్లాడుతూ, ఇదే పాటశాలలోచదువుకొన్న పూర్వ విద్యార్థి శ్రీ సుబ్బారావు హెడ్మాస్టరు అయినందుకు తమకు చాలా సంతోషంగా ఉన్నదనీ, పాటశాల పట్ల ప్రదర్శించిన అనుభవాలను ఆయన పరిరక్షిస్తారని భావిస్తున్నామని అన్నారు.

శ్రీశైలమహాక్షేత్రం ఉద్ధరణ

ఇంతవరకు జరిగిన పని సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: శ్రీ శైలభ్రమరాంబా మల్లికార్జున దేవాలయ ఉద్ధరణ సంఘ కార్యవర్గమువారు ఈనెల 10వ తేదీన శ్రీశైలంలో ఉద్ధరణసంఘం ఉపాధ్యక్షులు శ్రీరాజా వన్నాలాల్‌పిట్టీ అధ్యక్షతన సమావేశమై ఇంతవరకు వ్యయముచేసిన మూడు లక్షల పదివేల ఉద్ధరణ కార్యక్రమాలను ఆమోదించారు. దేవాదాయశాఖకమిషనర్ శ్రీ సైడి లక్ష్మయ్య ఉద్ధరణసంఘం కార్యవర్గసభ్యుడు శ్రీ వేదాం రామానుజస్వామి, చిట్టా పెద వెంకటస్వామి, దేవస్థానము కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ పి. సీతారామయ్య పాల్గొన్నారు.

ఉద్ధరణసంఘం కార్యవర్గసభ్యులు, దేవాదాయశాఖమంత్రి, శ్రీమతి సదాలక్ష్మి పునరుద్ధరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఉద్ధరణసంఘకార్యక్రమము ఈ పథకాలను ఆమోదించింది. ఈపథకాలక్రింద ఈ మొత్తాలు వెచ్చించబడినది.

కల్యాణమండపము రు 21,541, నంది మండపము రు 44,067, ఉత్తరదిశసొలు మండపాలు రు 52,069, పశ్చిమదిశసొలు మండపాలు రు 41,519 (నిర్మాణములో వున్నాయి); శ్రీ భ్రమరాంబా దేవాలయంలో గర్భాలయము చలవరాతి పరువు రు 21,460 లు, పక్షి గణపతి ఆలయం రు 4623, శ్రీ భ్రమరాంబాదేవాలయ విమానము రు 71,91 సహస్రలింగ రామలింగేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ రు 395 (పథకము రు 22500) వీరభద్రస్వామి, అర్ధనారీశ్వర స్వామి, పంచపాండవుల గుళ్లు రు 10,821 లు, మునతమఠం రు 396 (పథకము అంచనా రు 11,000) రామపీఠేశ్వరస్వామి ఆలయ పథకము అంచనా రు 8600, ఉత్తరప్రాకారములో పడిపోయినగోడ మరమ్మతు కు రు 4289 లు.

శ్రీ భ్రమరాంబదేవాలయ ప్రదక్షిణమండపము రు 27263 (అంచనా 3,55,000) రత్నగిర్రగణపతి, శ్రీ వీరభద్రస్వామి ముఖమండపములోవున్న మూర్తులకు కిటకిటాలు పునరుద్ధరణ రు 645 లు, మల్లికార్జునస్వామి ఆలయంలో పలువరాళ్లు పరచేపనిందుకు రు 1418 లు. ఆలయం గోపురము పైభాగము తెక్కించినందుకు రు 10,635 లు, ముఖమండపములోని స్థంభాల పునరుద్ధరణకు రు 8256, శ్రీ కృష్ణదేవరాయగోపురం దారి బాగుచేసినందుకు రు 6625 లు, స్వామి ఆలయమండపము శిల్పులచే పాలిష్ బాగుచేసి తెక్కించినందుకు రు 32500; సిమింటు నందులు రు 283. నాగాభరణములు రు 1406, శివేశ్వరంమెట్టకు రు 6073, అంబాదేవాలయ స్వర్ణకలశమునకు రు 4000, అష్టనాగులూట వందరత్నములో లోకకల్యాణార్థమై చేసిన యజ్ఞమునకు రు 10000 లు.

అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ భ్రమరాంబాదేవాలయ పడమరగోపుర నిర్మాణానికి అంకురార్పణ 7 వ తేదీన జరిపారు.

ప్రభుత్వ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీలు

నిర్మాణానికి ప్రత్యేక కార్పొరేషన్

న్యూఢిల్లీ: ఫిబ్రవరి 14. ప్రభుత్వ రంగంలో ఉక్కు కర్మాగారాల నిర్మాణంలో ఎక్కడ వాటా నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయబడుతోందని, ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ఇప్పటున్న కంట్రాక్టర్లకు అనుబంధంగా పనిచేసేందుకు, నిర్మాణం ఖర్చులు తగ్గించేందుకు ఉక్కు పరిశ్రమ రంగంలో నైపుణ్యాన్ని కాపాడేందుకు ఈ ఏర్పాటు జరుగుతోందని అన్నారు.

ఢిల్లీలో శ్రీమతి మేగ్సేసే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14. ఫిలిప్పైన్స్‌కు అధ్యక్షుడుగా పనిచేసిన శ్రీ మేగ్సేసే భార్య శ్రీమతి లజ్ మేగ్సేసే నిన్న ఢిల్లీకి చేరుకున్నారు. నేడు ఆమె రాజ్‌ఘాట్‌వెళ్లి గాంధీజీ సమాధిని దర్శించి, పూలమాలలు సమర్పించారు.

షార్టుహాండ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : షార్టుహాండ్ (ఇంగ్లీషు—తెలుగు) హైస్పీడు పరీక్షలో ఈ క్రిందినంబర్లు గలవారు పాసయినవారు:

ఇంగ్లీషు షార్టుహాండ్

లోయర్ గ్రేడు

మొదటి తరగతి

విశాఖపట్నం:—98.
ఏలూరు:—1186.
రాజమండ్రి:—1135 (పి)
తణుకు:—1608.
విజయవాడ:—2293 2447 2454
గుంటూరు:—2670.
తెనాలి.—3410 3414.
నెల్లూరు:—3687 3689 3690 3694 3736.
అనంతపురం:—4094 4124 4128

రెండవ తరగతి

శ్రీకాకుళం:—32 83 84 87.
విశాఖపట్నం:—89 90 91 92 94 95 96 99 100 02 03 04 237 58 301 02 04 48 52 54 74 407 08.
విజయనగరం:—434 65 71 81 521 22 28 50 542.
కాకినాడ.—593 94 663 64 69 97 711 46 71 868.
అమలాపురం.—ఎవ్వరూ పాసు కాలేదు.
రాజమండ్రి:—1032 37 56 1100 1101 03 07 29 31 35.
ఏలూరు:—1144 45 65 66 1228 40.
భీమవరం:—1375 86 1440 55.
తాడేపల్లిగూడెం:—ఎవ్వరూ పాసు కాలేదు.
తణుకు:—1596 1627.
మచిలీపట్నం:—1664 66 68 69 1742 44 45 46 48 49 1815 18 34 54 75.
విజయవాడ:—2118 2229 94 2315 51 2440 45 48 53 2536 2537.
గుంటూరు:—2541 2542 71 73 86 2712 2848.
బాపట్ల:—2997 3157.
తెనాలి —3408 16 20 99.
ఒంగోలు:—3565 మాత్రం.
నెల్లూరు:—3688 93.
కర్నూలు.—ఎవ్వరూ పాసుకాలేదు.
ఆదోని:—ఎవ్వరూ పాసు కాలేదు.
అనంతపురం:—3998 99 4000 95 97 4120 29.
కడప:—4232 34.
చిత్తూరు —4301 02 06.
తిరుపతి.—4475 మాత్రం.
హైదరాబాద్:—4540 41 4601 73 4950 5018 98 5243 5463 5563 97.
సికింద్రాబాద్:—5773 5810 22 30 63 64 79.
వరంగల్లు —ఎవరూ పాసు కాలేదు.

హయ్యర్ గ్రేడు

మొదటి తరగతి

ఎవరూ పాసు కాలేదు

రెండవ తరగతి

విశాఖపట్నం.—161 170.
ఏలూరు:—1238 మాత్రం.
నెల్లూరు:—3695 మాత్రం.
తిరుపతి.—4472 మాత్రం.
హైదరాబాద్ —4953 75
సికింద్రాబాద్:—5820 33 60.

హైస్పీడు పరీక్ష

(నిమిషానికి 150 మాటలు)

రెండవ తరగతి

విజయవాడ —2540—పి మాత్రం.
హైదరాబాద్.—5653 మాత్రం.

నిమిషానికి 180 మాటలు.

రెండవ తరగతి

హైదరాబాద్:—5659 మాత్రం.

తెలుగు షార్ట్‌హాండ్

లోయర్ గ్రేడు.

మొదటి తరగతి:—ఎవ్వరూ పాసు కాలేదు.

రెండవ తరగతి:—మచిలీపట్నం: ఎవ్వరూ పాసు కాలేదు.
హైదరాబాద్:—5545 మాత్రం.
హయ్యర్ గ్రేడు ఎవ్వరూ పాసు కాలేదు.

డిపార్టుమెంటల్ పరీక్షల ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ 1963 డిసెంబరులో నిర్వహించిన ఈ క్రింది డిపార్టుమెంటల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు.

రివిన్యూ సెక్షన్—పార్టు I

3007 11 13 15 21 26 27 30 31 35 44 3264 67 3315 35 43 49 3549 66 67 3708 15 16 18 29 32 37 38 45 46 60 66 97 4201 15 19 23 31 39 45—ఎ 53 58 67 72 77 79 89 4303 13 34 37 38 64 76 78 84 85 87 91 95 99 4963 67 70 71 73 75 80 84 85 5000 02 06 09 10 16 18 24 27 29 5188 90 92 5202 05 5342 43 57 65 71 76 84 92 93 5414 25—ఎ 30 5720 22 23 26 35 43 51 53 54 57 58 73 74 5962 69 89 98 6353 55 58 59 68 74 81 84 91 94 6403 6604 07 12 13 6714-ఎ 30 37 42 45 54 55 58 65 69 70 6978 79 83 92 93 95 99 7004 05 06 07 08 09 16 19 24 29 32 34 36 38 40 44 45 49 53 57 7285 92 96 97 మాత్రం.

అడ్వాన్సుడ్ లాంగ్వేజి సెక్షన్

తెలుగు—12532 13187 13188 13601 14729 14968 15162 ఉర్దూ—14481 మాత్రం.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల సెక్షన్

మొదటి పేపరు.

12510 11 14 17 21 12845 47 51 52 13177 13558 59 13560 562 564 567 568 569 909 910 911 914 915 916 917 919 922 924 927 14457 458 459 700 701 704 710 952 955 959 960 961 963 964 15158 159 160 605 609 723 724 761 766 956 957 959 17130 మాత్రం.

రెండవ పేపరు.

12511 12 13 15 18 21 843 44 45 50 51 52 55 13179 82 556 57 58 60 62 63 67 68 81 82 83 909 10 12 15 19 20 21 22 23 26 27 14457 72 73 700 704 05 06 08 10 11 12 13 25 951 52 55 57 58 59 63 64 15158 59 60 605 06 07 14 723 24 25 63 66 67 69 70 74 82 813 954 56 57 58 59 61 17130 219 మాత్రం.

మూడవ పేపరు

12511 12 26 27 844 45 51 52 13179 556 57 58 62 63 64 67 68 84 86 87 909 10 12 15 19 20 21 22 23 25 26 27 30 32 14474 75 703 05 06 08 09 10 11 12 25—ఎ 959 63 64 15158 59 60 727 66 67 69 70 71 74 75 81 82 814 959 59—ఎ 1713 17219 మాత్రం

సెప్టెంబర్‌లో తటస్థ దేశాల సమావేశం

పాల్గొనేందుకు పాక్ ప్రయత్నం: విదేశాంగ మంత్రుల సమావేశం ఢిల్లీలో జరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: తటస్థదేశాల సమావేశానికి ప్రాలపదికగా విదేశాంగ మంత్రుల సమావేశంను న్యూఢిల్లీలో జరుపాలని ప్రతిపాదించబడ వచ్చునని దౌత్యవర్గాలవారు ఇక్కడ పేర్కొన్నారు.

ఈ ఏడాది సెప్టెంబరులో తటస్థదేశాల సమావేశం జరుగవచ్చని తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎజెండాను, ఎర్పరిచేయాల నిర్ణయించేందుకు 26 దేశాల విదేశాంగ మంత్రులను ఆహ్వానించడం జరుగుతుంది. విదేశాంగ మంత్రుల సమావేశం న్యూఢిల్లీలో జరగడానికి ఐక్య అరబ్‌రిపబ్లిక్, యుగోస్లావియాలు సుముఖత చూపచున్నట్లు తటస్థదేశాల సమావేశాన్ని తమ దేశంలో జరుపాలని శ్రీలంక కోరుతున్నది. దాని సమగ్ర సమావేశం కైరోలో జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

తటస్థదేశాల సమావేశం మూడుదశల వారిగా జరుగుతుంది. సమావేశ కార్యక్రమాన్ని గూర్చి చర్చించేందుకు ఈ నెలాఖరునో, మార్చి ప్రారంభంలోనో 26 దేశాల రాయబారుల సమావేశం కైరోలో జరుగుతుంది.

సాధ్యమైనంతవరకు ఎక్కువదేశాలు ముఖ్యంగా దక్షిణ అమెరికా, యూరప్ దేశాలు ఈ తటస్థదేశాల సమావేశంలో పాల్గొనేందుకు వీలు కల్పించాలనీ, సైనిక ఒప్పందంలో సభ్యత్వమున్న దేశాలుకూడా ఈ సమావేశానికి హాజరవడానికి అనుమతించాలనీ యుగోస్లావియా అధ్యక్షుడు టిటో అభిప్రాయమైవున్నది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తటస్థదేశాల సమావేశంలో పాల్గొనేందుకు పాకిస్తాన్ యిటీవల ప్రయత్నిస్తున్నదని. ఈ విషయంలో శ్రీలంక, మరో రెండుదేశాలు పాకిస్తాన్‌ను బలపరచవచ్చు పాకిస్తాన్‌కు సైనికకూటమిలో సభ్యత్వమున్నా, మెల్లగా తటస్థత్వంకి తిరుగుతున్నదని ఈ దేశాల అభిప్రాయముగా వున్నది. ఈ అభిప్రాయాన్ని భారత్ అంగీకరించక పోవచ్చు. తటస్థదేశాల సమావేశంలో లాటిన్ అమెరికా యూరప్‌దేశాలలో సాధ్యమైనంతవరకు ఎక్కువ దేశాలను పాల్గొన్న విధ్యాలన్న అభిప్రాయాన్ని భారత్ బలపరుస్తుంది.

పదేళ్ళ వ్యవహారాల మంత్రిత్వశాఖ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. పణ్ణా జెనీవాలో మార్చి మూడో వారంలోపున్నా కైరోలో ఆగవచ్చని, తటస్థదేశాల సమావేశానికి సంబంధించిన సమన్వయగూర్చి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వంతో చర్చించవచ్చని తెలుస్తున్నది.

ఇది యిలావుండగా, తటస్థదేశాల సమావేశం జరుగకుండా చూచేందుకు ఇండోనీషియా దౌత్యప్రతినిధివర్గాలద్వారా కృషి చేస్తున్నది.

పాకిస్తాన్, శ్రీలంక, బర్మాదేశాల సందర్శనానంతరం, ఆఫ్రోఏషియాదేశాల సమావేశాన్ని జరుపాలని చైనా ప్రధాని సంయుక్త ప్రకటనలో ప్రముఖంగా పేర్కొనవచ్చునని భావించబడుతున్నది.



భారత విమానబలంలో పనిచేస్తూ చనిపోయినవారి కుటుంబాలకూ, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో విమానబలం మాజీ సిబ్బందికి గ్రాంట్లు, బహుమానాలు మంజూరుచేసి సహాయపడేందుకు, విమానబలానికి ప్రత్యేక సంఘం ఒకటి ఉన్నది. ఆ సంఘం నిధి వసూలుకు అడపాదడపా వినోదప్రదర్శనలు నిర్వహిస్తూంటుంది. ఈ సందర్భంలో ఇటీవల బెంగుళూరులో ఏర్పాటైన సినీతారల ప్రదర్శనాన్ని చూడటానికి జనం విరగబడివచ్చిన దృశ్యం.

యుద్ధవిరమణకు సోమాలి ఇథియోపియాల అంగీకారం

భద్రతామండలి సమావేశం వాయిదాకు విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 16:

ఆఫ్రికాదేశాల సమైక్య సంస్థకు చెందిన విదేశాంగమంత్రులు, రక్షణ మంత్రులు సమావేశమై ఇథియోపియా సోమాలీలు సరిహద్దున యుద్ధాన్ని విరమించాలని ఆదేశించారు. ఈ ఆదేశాన్ని ఇథియోపియా, సోమాలీలు శిరసావహించడానికి నిశ్చయించాయి.

addis అబాబాలో జరిగిన ఆఫ్రికాదేశాల సమైక్యసంస్థ అత్యవసర సమావేశం మొన్న రాత్రి అలాగే ముగిసింది.

సోమాలియా, మొన్న భద్రతామండలికి ఇథియోపియా దురాక్రమణ గురించి ఫిర్యాదు చేసింది. దాని ఆఫ్రికన్ సమైక్య సంస్థ ఆదేశాన్ని అంగీకరించడంవలన, మండలి సమావేశం వాయిదావేయాలని కొత్తగా అభ్యర్థన పంపింది.

ఆఫ్రికాదేశాల సమైక్య సంస్థ నిర్ణయాల పట్ల ఇథియోపియా ప్రభుత్వం సంతృప్తి వెల్లడించింది. అన్ని ఆఫ్రికాదేశాలు ఆ సంస్థపై పెట్టుకున్న ఆశలకు రుగ్మత్తుగానే ఈ నిర్ణయాలు ఉన్నవని, ఆఫ్రికాదేశాలు తమ సమస్యలను తామే పక్కబెట్టుకోగలరని నిరూపించాయి. ఇథియోపియా ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

పరిహద్దుల వద్ద సేనలకు యుద్ధ విరమణ ఉత్తర్వు పంపించటంకూడా వెల్లడించారు.

కైరోనుంచి వస్తున్న వార్తల ప్రకారం సోమాలియా ప్రభుత్వం యుద్ధ విరమణకు సమ్మతిస్తూ, ఆఫ్రికన్‌దేశాల సమైక్యసంస్థకు ప్రత్యేక దూతను పంపినట్లు తెలిసింది.

అవినీతి నిర్మూలన

ఫిర్యాదుల స్వీకారానికి ప్రత్యేక అధికారులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: అవినీతిని నిర్మూలించేందుకూ, ప్రజల ఇబ్బందులను తొలగించటంలోనూ ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం ఇటీవల ఏర్పాటు చేయబడిన ఆనతి కారణసంస్థ సంయుక్త సలహాదార్ సమితి నేడు ఇక్కడ దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా భవనంలో సమావేశమైంది.

సమితి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న మాజీ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ శ్రీ బ్రిజ్ కిషన్ చాందీవాలా, కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ కె. కె. షా ప్రభృతులు నేటి సమావేశానికి హాజరయ్యారు.

అవినీతి, అక్రమపాలనపైనా వచ్చే ఫిర్యాదులను ఈ సమితినుంచి ప్రభుత్వం తరఫున స్వీకరించే నిమిత్తం కేంద్రప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించగలదని తెలుస్తోంది. ఢిల్లీ పరిపాలనా వ్యవస్థపైనా వచ్చే ఫిర్యాదుల విషయంలో ఒక ప్రత్యేకాధికారి ఏర్పాటు కావచ్చు.

ప్రజల ఇబ్బందులను తెలుసుకుని, వాటిని తొలగించేందుకు పూనుకొనడానికి, తమ వ్యవహారించవలసిన తీరుపై సమితి నేటి సమావేశంలో చర్చించింది. ప్రజలవద్దనుంచి ఫిర్యాదులు సేకరించేందుకు అది రెండు నాలుగు రోజులలో ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

పెకింగ్ ప్రభుత్వానికి ఫ్రెంచి గుర్తింపు

బాన్ సందేహాలు: డిగాల్‌తో ఎర్హార్డ్ మంతనాలు

పారిస్, ఫిబ్రవరి 16: ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాల్‌తో గత రెండు రోజులుగా లాభం జరుపుతున్న మంతనాలలో కమ్యూనిస్టు చైనాను (ఫ్రెంచ్) గుర్తించటంపట్ల కొన్ని సందేహాలు వ్యక్తంచేశామని పశ్చిమ జర్మనీ ప్రధాని డా. లుడ్విగ్ ఎర్హార్డ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఫ్రెంచి ప్రభుత్వవిధానంలోని ఈ అంతరంతో పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఏకీభవించజాలదని ఆయన ఇక్కడ జర్మన్ పత్రికా విలేఖరులకు తెల్పారు. అయితే ఫ్రెంచి నిర్ణయాన్ని విమర్శించే హక్కు తమకులేదనికూడా చెప్పారు.

గుర్తింపు విషయంలో తూర్పు జర్మనీని పెకింగ్ ప్రభుత్వంలో సమంగా చూచేలేదని ఫ్రెంచి ప్రభుత్వం తమకు హామీ ఇచ్చినట్లు డా. ఎర్హార్డ్ తెలియజేశారు.

పారిస్‌లో జరిపిన సమాలోచనలు తమకు బాగా సంతృప్తి కలిగించాయని ఆయన అన్నారు.

తూర్పు జర్మన్‌లకు "క్రిస్మస్ పాసులు" ఇచ్చే పద్ధతిని మరొకసారి అమలుచేయడానికి తమ ప్రభుత్వం సంపద్గంగాలేదనీ, తూర్పు పశ్చిమాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగ చేసుకున్నారనీ డా. ఎర్హార్డ్ చెప్పారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కార మార్గం

జెక్ ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 15:

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చిస్తున్నాయి ప్రతినిధి ప్రొఫెసర్ జిరీ పాజెక్ మాట్లాడుతూ పత్రాలన్నింటినీ పరిశీలించి, ఉభయపక్షాలు చేసిన వాదాలను జాగ్రత్తగా పిన్నపెడుట, వివాదం ఆసలు స్వరూపాన్ని మార్చివేసే కొత్త పరిణామమేమీ సంభవించకుండా తమ ప్రతినిధివర్గానికి తోచలేదన్నారు.

ఈ వాదం తమముందుడున్న వివాదం కేవలగాదా రెండు ముఖ్యమైన దేశాలకు సంబంధించిందనీ, ఆదేశాలు భౌగోళికంగా సన్నిహితమైనవిగా, వాటిజాతి, చారిత్రక అనుభవాలు, నాగరికతదారాలు ఒకటేనని, ఇటీవల కాలంవరకూ కూడా అవి విదేశీయుల, వలసరాజ్యాల దండయాత్రలను, దోపిడిని సమిష్టిగా ఎదుర్కొన్నాయనీ ఆయన చెప్పారు.

భారత ఉపఖండంలో విభజనలు, మతకర్షలాలు పూర్తిగా వలసరాజ్యాల పరిపాలన మూలంగా సంక్రమించినవేనని ప్రొఫెసర్ పాజెక్ అన్నారు. స్వాతంత్ర్యం భారత ఉపఖండంలో కొనసాగుతున్న మతకర్షలాలకు చారిత్రక కారణాలుమీటో తాము వివరించటం లేదని తెలుపూ. మాజీ వలస ప్రభుత్వం నిర్వహించినపాత్రను నిర్మూలించే వీలులేదన్నారు. జమ్మూ-కాశ్మీర్ సమస్యకూడా వలస ప్రభుత్వం సృష్టించిన పెక్కు జటిలమైన సమస్యలలో ఒక భాగమాత్రమేనన్నారు.

ఈ సందర్భంలో భారత, పాకిస్తాన్ తేలనేకత, లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా రాజ్యాలను, ఆఖరికి మధ్య, తూర్పు ఐరోపా రాజ్యాలనుకూడా పేర్కొనవచ్చునని, ఆ రాజ్యాల ప్రజలు ఒకేజాతికి చెందిన వారైనా ఒకరితోఒకరు తగాదా పడుతున్నారనీ ప్రొఫెసర్ పాజెక్ చెప్పారు.

ఈ అన్ని సమస్యల విషయంలోనూ ప్రజలు గొప్ప ఓర్పు, సహనం చూపవలసి ఉంటుందన్నారు. ఇరాంటి వివాదాలను ఆయా పక్షాలు శాంతియుత పద్ధతులలో, ప్రత్యక్ష సమాలోచనద్వారా మాత్రమే పరిష్కరించుకోవలసి ఉంటుందికూడా చెప్పారు.

రాంమూర్తినాయుడుచే నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16: కాంగ్రెసు ఎన్నికల్లో అక్రమతలను పి.సి.సి., ఎ.ఐ.సి.సి నాయకులప్రసీదిచేసేందుకు 4 రోజులు క్రిందట ప్రారంభించిన నిరాహారదీక్షను మాజీ మేయరు శ్రీ రామమూర్తినాయుడు విరమించినట్లు తెలుస్తున్నారు.

సర్కస్‌లో శిక్షణ

సోవియట్ సర్కస్ డైరెక్టరు వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16: మాస్కో సర్కస్ స్కూల్లో పిల్లలు, సర్కస్ ఫీల్డులో లక్షమంది యువకులకు శిక్షణ ఇస్తున్నట్లు గ్రేటు సోవియట్ సర్కస్ డైరెక్టరు శ్రీ వలోషిన్ చెప్పారు.

ఏమైనాకి పూర్వంవలెగాక ఇప్పుడు సర్కస్ ఒకకళగా వృద్ధి అయిందనీ, రష్యాలో సర్కస్ ప్రభుత్వ యాజమాన్యములోనే వున్నట్లు ఆయన తెలియజేశారు.

1927 లో ప్రారంభమైన మాస్కో సర్కస్‌స్కూలు ఇంతవరకు 2700 మంది కళాకారులకు శిక్షణ ఇచ్చినట్లు శ్రీ వలోషిన్ చెప్పారు. సోవియట్ ప్రభుత్వము పాఠశాల నిర్వహణ ఖర్చులకింద రు 15 లక్షలు ఇస్తున్నట్లు, ఆమదేశములో శాస్త్రీయముగా వుండేది ఒకటి, నంచారమచేసే సర్కస్ ఒకటి వున్నాయని అన్నారు.

1956-57 లో ఒకసారి ఇక్కడికి వచ్చినట్లు తెలియజేసి, భారతదేశపు సర్కస్‌లను ప్రశంసించారు. ఈ సందర్భములో శ్రీ వలోషిన్ కమలాసర్కస్, రేయినా సర్కస్, జెమినీ సర్కస్‌ల పేర్లను ఉదహరించారు. పరిణామైన శిక్షణపుంటే ప్రపంచములోని ఇతర సర్కస్‌లకంటే మిన్నగా వుండే అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు.

బొంబాయిలో ప్రదర్శనములు ఇచ్చామనీ, హైదరాబాద్‌లో స్థలం బాగుబాయిలో కన్నా బాగావుందని అన్నారు ఇక్కడ నుండి మద్రాస్ చేరనున్నట్లు తెలియజేశారు మొదటి రోజు ప్రదర్శనమునకు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, రెండవరోజున ముఖ్యమంత్రి 19 వ తేదీన గవర్నర్ హాజరవుతారు.

4 వ ప్రణాళికాంతానికి:

30 వేల ఇంజనీర్లకు నిరుద్యోగ ప్రమాదం

ఇంజనీరింగ్ విద్యా విస్తరణను మూడు సంవత్సరాలు ఆపాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: మూడవ ప్రణాళికలో ఆశించినలక్ష్యాలను పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు సాధిస్తే, 4-వ ప్రణాళికా కాలంలో అవసరానికి మించి 30 వేలమంది ఇంజనీర్లు, సాంకేతికులు ఉంటారని "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ మ్యాన్‌పవర్ రీసర్చ్" వారు జరిపిన పరిశోధనలవల్ల తెలుస్తున్నది.

కావలసిన వారికంటే ఎక్కువగా ఇంజనీర్లు సాంకేతికులు వుండే పరిస్థితి ఏర్పడకుండా చూచేనిమిత్తము, తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరమునుండి మూడేండ్లపాటు ఇంజనీరింగ్ విద్యావిస్తరణను నిలిపివేయాలని పై 'రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్' సూచించింది.

ఈ ఇన్‌స్టిట్యూట్ జరిపిన పరిశోధనల వల్ల తేలిన విషయాలిమూడవ ప్రణాళికలోని అసలు లక్ష్యాలను పెంచకుండా; శీఘ్రగతిని వాటిని సాధించడము మొదలుపెడితేనే తృతీయ ప్రణాళికాంతానికి 246000 మంది ఇంజనీర్లు, సాంకేతికులు వుంటారు; నాల్గవ ప్రణాళికాంతానికి 414,000 మంది వుంటారు. అనగా 4 వ ప్రణాళిక కాలంలో 168000 మంది ఇంజనీర్లు, సాంకేతికులు కాలేజీలనుండి బయటికి వస్తారు. ఇలాగుకూడా వుపన్నిర్లయిందుటచే లక్ష్యాలు సాధించబడితే మూడవ ప్రణాళికాంతానికి 246000 మంది, 4 వ ప్రణాళికాంతానికి 443000 మంది ఇంజనీర్లు, సాంకేతికులు చదువులు ముగించుకొని కాలేజీలనుండి బయటికి వస్తారు. అనగా 4 వ ప్రణాళికాంతంలో ఇంజనీర్లు, సాంకేతికుల సంఖ్య గరిష్ట 197000 మంది. కాని 4 వ ప్రణాళికా కాలము కావలసివచ్చే ఇంజనీర్లు, సాంకేతికులు 167000 మంది కాగా మిగిలిపోయేవారు 30 వేలమంది.

ఇంజనీరింగ్ విద్యావిస్తరణ కార్యక్రమాన్ని మూడేండ్లపాటు నిలిపివేస్తే, 5 వ ప్రణాళికా కాలంలోకూడా ఇంజనీర్లు, సాంకేతికుల కొరత ఏర్పడదు. సాధించిన అభివృద్ధిని స్థిరపరచుకునేందుకు ఈ మూడేండ్ల కాలాన్ని వినియోగించుకోవచ్చు.

ఇంజనీర్లకొరత ఒక సమస్యగా వుండటమను పొరుపుకు. ఇంజనీర్ల కొరత ఇంకా వున్నదంటే, మొత్తముమీద ప్రత్యేకానుభవమున్నవారు తగినంతమందిలేరనే స్పష్టపడుతుంది. ఇంజనీర్లు సాంకేతికులు ఒక ప్రాంతమునుండి మరో ప్రాంతానికి పోయేందుకు తగిన ఏర్పాట్లు లేక పోవడంకూడా ఈ కొరతకి కారణమువావచ్చు."

బస్సు తలక్రిందులై 26 గురికి గాయాలు

తిరుచివద్ద సంఘటన

తిరుచిరాపల్లి, ఫిబ్రవరి 16: విస్తుపడ్డ బస్సును తిరుచి కరూర్‌రోడ్డుమీద ఒకబస్సు తల్లక్రిందులైనప్పుడు 26 గురు ప్రయాణికులు గాయపడ్డారు.

గ్రామీణరోడ్డు, ఎదురు వచ్చిన లారీని తప్పించబోయి బస్సు తలక్రిందులైనట్లు తెలుస్తున్నది. గాయపడ్డవారు తిరుచి ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు.

మిగ్ విమానం నమూనాలో మార్పు

భారతప్రభుత్వంకోర్కెప్రకారం విమానాన్ని శక్తివంతంచేసేందుకు రష్యా సమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: మిగ్ విమానాల నిర్మాణానికి సంబంధించిన బేరం వివరాలు ఇంకా ఖరారుకావలసి ఉన్నప్పటికీ, భారత ప్రభుత్వం కోర్కెను తిరస్కరించకుండా మిగ్ '21' విమానాన్ని మరింత శక్తివంతంచేసేట్లుగా నమూనాలో మార్పును రష్యా సమ్మతించినట్లు తెలిసింది.

అన్నరకాల వాతావరణంలోనేగాక రాత్రిపూట ఎగరేట్లుగానూ, క్షిపణులను ఎదుర్కొనేట్లుగానూ మిగ్ విమానం శక్తివంతంగా ఉండాలని ఢిల్లీ కోరింది.

ఈ కొత్త విమానం నమూనా త్వరలోనే ఢిల్లీకి అందవచ్చునని, విమానం చట్రం, ఇంజన్ ఇప్పుడు సంగ్రహించిన రెండు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అవుతుందని, రాకెట్లు మూడవ ఫ్యాక్టరీలో తయారవుతాయని తెలుస్తోంది.

విమానాలపుని, విమానాలపై ప్రయోగించే రాకెట్ల నిర్మాణం 'మిగ్' ప్రాజెక్టులో ఒకభాగమని, రాకెట్లు హైదరాబాదు ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతాయని ప్రభుత్వం ఇప్పుడు బయటపెట్టింది.

ఎరోస్పేస్ ఇంజినీరింగ్ నిపుణులైన కేశవన్ బ్రదర్సు అధ్యక్షుడు నాగ్ చౌధరి ఇక్కడికి వచ్చారు. అనంతరం వారు రష్యా ప్రతినిధి ఏవియేషన్ ఇండస్ట్రీ ఎయిరాయిచేసి, ఆ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలు తెలియజేస్తారు.

ఇప్పటికే మిగ్ విమానాల తయారీలో రష్యనులు ఎక్కువగా పాల్గొనుకుంటారని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి డబ్బు వ్యవహారాలన్నీ సజావుగా పరిశీలనలో చర్చించగలరని అనుకుంటున్నారు.

ఇదివరకు షరతులప్రకారం ఏడేళ్లలోగా రష్యా ప్రాజెక్టుకు సంబంధించిన ఖరీదాన్ని తిరిగిచేయాలి; వడ్డీరేటుకూడా ఎక్కువ. ఇది భారతప్రభుత్వానికి నచ్చలేదు.

ఈ విషయాన్నికూడా "మిగ్" బృందం పరిశీలిస్తుంది.

షోంబే ఆరోపణలు: అదౌలా ఖండన

తియోఫిల్ పట్టి, ఫిబ్రవరి 14: మాజీ ప్రధాని శ్రీ సాదిక్ ఖాన్ బుయిబా మరణానికి, ఆయన భారతదేశపు లబ్ధాన్ని కాపాడటానికి తాను కారణమని మాజీ కటంగా అధ్యక్షుడు శ్రీ మోంబే తనపై తేసిన ఆరోపణను నేడు కాంగో ప్రధాని శ్రీ పెర్సీ అదౌలా తీవ్రంగా ఖండించారు.

శ్రీ మోంబే బుధవారంనాడు మాడ్రిడ్‌లో మాట్లాడుతూ శ్రీ అదౌలా, ఇతర కేంద్ర ప్రభుత్వ నాయకులు ఉత్తర్వులపై శ్రీ బుయింబా, మరో ఇద్దరు హత్య చేయబడ్డారని, శ్రీ అదౌలా వారి భార్యల దేహాలను సల్ఫ్యూరిక్ యాసిడ్‌లో ముంచి నాశనం చేశారని ఆరోపించారు.

ఈ ఆరోపణను నిరాకరించటానికి ఆయన ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ అదౌలా శ్రీ మోంబేను కోగారు.

కిం॥ శే॥ వి. టి. కృష్ణమాచారి

రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: నిన్న మద్రాసులో మరణించిన రాజ్యసభ్యుడు, ప్రజా శాసనసంఘం మాజీ డిప్యూటీ అయిన శ్రీ వి. టి. కృష్ణమాచారి స్మృతికి నేడు రాజ్యసభ శ్రద్ధాంజలి ఘటించింది.

ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ అల్వా పరిపాలకునిగా, ప్రజాశాసకునిగా, విద్యావేత్తగా, పార్లమెంటుసభ్యునిగా శ్రీ కృష్ణమాచారి చేసిన అమూల్యసేవను వివరించారు తర్వాత సభ కొంతసేపు మౌనంగా లేచి నిలబడ్డారు.

ఆయన మృతితో సభ నిరుపేద అయినదని శ్రీమతి అల్వా అన్నారు. జైపూర్ దివానుగా ఆయన ఆ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనచేయటానికి కృషిచేశారు. 1961 లో ఆయన రాజ్యసభసభ్యునిగా ఎన్నికైనారు.

ఆయన కుటుంబానికి సభ సానుభూతిని అందజేస్తామని శ్రీమతి అల్వా తెల్పారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ శ్రీ కృష్ణమాచారి మృతికి తమ సంతాపాన్ని తెలియజేస్తూ ఒకసందేశం యిచ్చారు. లండన్‌లో ఆయన శ్రీ కృష్ణమాచారి భారత్‌కు చేసిన విలువైన సేవలు, ముఖ్యంగా స్వాతంత్ర్యానంతరం వారు చేసిన సేవలను ప్రజలు చిరకాలం జ్ఞప్తియందుంచుకుంటారని అన్నారు. ఆయన మరణం దూరదృష్టికల వ్యక్తిని, అనేక నైజాన్నాన్ని, అనుభవాన్ని మన ఆభివృద్ధి ప్రణాళికలయందు జోప్యించారని, ఆయన మృతి దేశానికి తీరని నష్టమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: పార్లమెంటు నేడు రాజ్యసభ సభ్యుడు కిం॥ శే॥ వి. టి. కృష్ణమాచారి స్మృతికి శ్రద్ధాంజలి ఘటించింది. రాజ్యసభలో ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ అల్వా, లోక్‌సభలో సభాపతి శ్రీ హుకుంసింగ్ ఆయన అమూల్య సేవలను వర్ణించిన పిమ్మట ఉభయ సభలో సభ్యులు కొంతసేపు మౌనంగా నిలబడ్డారు.

లావోస్‌లో క్లిష్ట పరిస్థితి

బాంకాక్, ఫిబ్రవరి 15: లావోస్‌లో పరిస్థితి చాలా క్లిష్టంగా ఉన్నదని లావోస్ ఉప ప్రధాన మంత్రి జనరల్ పౌమీనోసవన్ తెలియజేశారు.

లావోస్ మధ్య భాగంలోవున్న జియెంగ్ వామోస్ రాష్ట్రాలోని లావోస్ స్థావరాన్ని ఉత్తర వియత్నామ్ సైన్యాలు నరికివేశాయని ఆయన చెప్పారు.

"దీనిని ప్రోత్సహించినట్లయితే-పెకింగ్‌ను పారిస్ గుర్తించటంవల్ల ఆవలే జరుగుతుందని వాస్తవం-మన్నీ ప్రమాదభరితమైన పరిస్థితికి దారి ఏర్పడుతుంది. శాంతి స్థాపన అవకాశాలు ఉత్తరోత్తరా ఎలా ఉంటాయో చెప్పటం కష్టమైపోతుంది." అనికూడా ఆయన వివరించారు.

దక్షిణ వియత్నాంలో వియత్‌కాంగ్‌పట్ల కొనసాగుతున్న యుద్ధం గురించి తెల్పుతూ సూర్యి మాట్లాడుతూ, "దక్షిణ వియత్నాం ప్రజలు తమ కర్తవ్యాన్ని నిర్వహించేందుకు అవసరమయ్యే పరిస్థితి సంసిద్ధత యావత్తు అక్కడ ఉన్నదే"ని విదేశాంగమంత్రి తెల్పారు.

భవిష్యత్తును గూర్చి నమ్మకం వ్యక్తంతో మాట్లాడ గలిగేందుకు కొంతకాలం వేచి ఉండవలసి వస్తుందని ఆయన తెల్పారు.

బర్మా, బెర్లిన్ సమస్యలమీద సోవియట్ యూనియన్‌తో త్వరలో సమాలోచనలు జరుగకపోవచ్చునని శ్రీ రస్క్ తెలియజేశారు.

"బర్మా-బెర్లిన్ సమస్యలు తుది పరిష్కారం విషయంలో ఉభయ పక్షాలమధ్య విస్తృతమైన అంతరముంది. సమాలోచనలు కావలసివచ్చే ప్రాపంచిక అక్కడలేదు" అని ఆయన వివరించారు.

సమావా కాలువ వ్యవహారంలోనూ, ఆఫ్రికా సమస్యల విషయంలోనూ అమెరికా విధానాన్ని కూడా ఆయన తెల్పారు.

అండమాన్ నికోబార్ దీవుల్లో నౌకాబలం

పోర్ట్‌బ్లెయిర్‌లో స్థావరానికి వైస్ అడ్మిరల్ సోమన్ చే ప్రారంభోత్సవం

పోర్ట్ బ్లెయిర్ (అండమాన్), ఫిబ్రవరి 15: కొచ్చిలో నేవల్ చీఫ్-అడ్మిరల్ ఎస్. ఎం. సోమన్ నేడు అండమాన్ దీవులలో స్థావరమనే ప్రారంభోత్సవం జరుపుటంతో అండమాన్, నికోబార్ దీవులకు భారత నౌకాబలం మొదటి స్థావరం ఏర్పడింది.

పోర్ట్ బ్లెయిర్ హార్బర్‌కు ఎదురుగా ఉన్న అడ్డ కొండమీద ఈ సందర్భంలో ఏర్పాటైన ఉత్సవంలో నౌకాబలసిబ్బంది, నూతన స్థావరం అధికారి కమాండర్ హెచ్. టి. సుబ్బయ్య, కమీషనింగ్ వారంట్ ఆఫీసర్ అధికారులు, నౌకాబలం సంప్రదాయాన్ని అనుసరించి, నేవల్ చీఫ్‌కు గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత నేవల్ చీఫ్ ప్రసంగిస్తూ, ఈ ప్రాంతం ప్రాముఖ్యతను వివరించారు. ఈ ప్రాంతం ఆర్థికంగా, వ్యూహపరంగా ఎంతో ప్రాముఖ్యమైనదని, ఈ ప్రాంతం ప్రజలు ఆ ప్రాంతంలో ఆర్థికంగా ఎదుగుతార

"సుశిక్షితులైనవారికి సదవకాశాలు"

విద్యావిధాన ఆశయంపై అమెరికా రాయబారి శ్రీ బౌల్స్ వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 14: మానవుని మనస్సు యొక్క సృజనాత్మక శక్తులను పెంపొందింపజేయగల విద్యావిధానాన్ని రూపొందించవలసినదిగా అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ సూచించారు.

"అలాంటి విద్యావ్యవస్థ ఒక వరాలు లాంటిది. కోట్లకొద్దీ ప్రజల స్వాభావిక శక్తిని మానవసేవను అంకితం చేయటంలోను మానుషాలను సేవిస్తూనే, ఆర్థిక వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అనుమతించే సాంఘిక, రాజకీయ వ్యవస్థలను వ్యవస్థీకరించటంలోను అది ఒక నవ ప్రమాణాన్ని ఆవిష్కరిస్తుంది." అని కలకత్తా విశ్వవిద్యాలయంవద్ద స్నాతకోపన్యాసం చేస్తూ శ్రీ బౌల్స్ చెప్పారు.

"జర్మన్ దమ్ముతమైన సమాజానికి విద్య ప్రధాన పోషకమని అలాంటి విద్యావిధానం మంచి తయారైన యువజనులను ఉత్తమ ఉపకారులు కల్పించగల మార్గాలను అన్వేషించటానికి ప్రభుత్వము, సమాజము రెండూ కృషిచేయాలని అమెరికా రాయబారి తెలిపారు. విద్యకు ప్రాధాన్యాన్నిచ్చే ప్రజాస్వామ్య సంప్రదాయాలు, అభ్యుదయ సంస్థలు కీలకప్రాయంగా మొత్తం సమాజ స్వభావంపైన గోచరించే విద్య ప్రభావాన్ని ప్రోత్సహించాలన్నారు.

ముఖ్యంగా భారతదేశంలాంటి ప్రణాళికా బద్ధమైన కార్యక్రమంగల దేశానికి దీనికి ప్రత్యేక ప్రాధాన్య మున్నదని అమెరికా రాయబారి తెలిపారు.

ఒకవైపు, తన యువజనులను వ్యయంగా ఆలోచనాపరులుగాను, తమ సమస్యలను తామే పరిష్కరించు కొనగలవారిగాను శిక్షణయివ్వ, యీ శక్తిసామర్థ్యాల వినియోగానికి తగు అవకాశాలను కల్పించని పక్షంలో వారిలోని విరాశాభావం పెరుగుతుందని శ్రీ బౌల్స్ హెచ్చరించారు.

గాంధీజీ సూచించినట్లు, నిర్దుష్టమైన ప్రగతి విద్యావిధానంలోను మానసిక, శారీరక పరిశ్రమకు స్థానం కల్పించవలసి వున్నదన్నారు.

ఢిల్లీకి తూర్పు జర్మనీ ఉపప్రధాని రాక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14: జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) మంత్రిమండలి ఉపాధ్యక్షుడు బ్రూనో లూస్నెర్ వారంరోజులపాటు మనదేశంలో పర్యటించడానికి ఢిల్లీ వచ్చారు.

ఆయన వెంట విదేశాంగశాఖ ఉపమంత్రి ఉత్స్గాంగ్ కీసెన్ వెట్నర్ విదేశీ వాణిజ్యశాఖ ఉపమంత్రి ఫ్రిట్జ్ కోజ్, మరి కొందరు అధికారులు కూడా వచ్చారు.

బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నీవిన్‌కు ఈ నెల 8న పాలం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ స్వాగతం చెప్పినప్పటి చిత్రం. శ్రీమతి ఇందిరాగాంధీనికూడా ఇందులో చూడవచ్చు.

బర్మా-చైనా సంబంధాలు

ఆర్థిక సహకారం అభివృద్ధి: చౌఎన్‌లైకి నెవిన్ విందు

రంగూన్, ఫిబ్రవరి 15. బర్మాలో అయిదురోజులపాటు అధికారపూర్వక పర్యటనకు వచ్చిన చైనాప్రధాని చౌఎన్‌లైకి బర్మా విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నె విన్ రాత్రి విందుచేశారు.

శ్రీ చౌతో ఉప ప్రధాని మార్షల్ చెన్ యీ కూడా వచ్చారు

విందులో జనరల్ నెవిన్ బర్మా – చైనాల మధ్య సంబంధాలు తృప్తికరంగా ఉన్నవనీ, ఆర్థికరంగంలో సహకారం వృద్ధిచెందుతోందనీ అన్నారు.

రాకపోకల సౌకర్యాలు పెంపొంది దేశాలను అత్యంత సన్నిహితంచేసిన ఈ కాలంలో వ్యక్తులమధ్యనేకాక దేశాలమధ్యకూడా సన్నిహితస్నేహాలతోకూడిన సంబంధాలు వుండటం చాలా అవసరమని ఆయన అన్నారు.

చౌ ఎన్ లై ఆఫ్రికాలో 'జయప్రదమైన' యాత్ర జరిపివచ్చినందుకు జనరల్ నెవిన్ అభినందించారు.

స్వల్ప వడ్డీకి నీటి సప్లై పథకాలకు ఋణాలు

ప్రణాళికా సంఘానికి డా. సుశీలా నయ్యర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: చిన్తపాటి నీటిపారుదల, రైతులకిచ్చిన ఋణాల విషయంలో మాదిరి, నీటిసప్లయి పథకాలకు యిచ్చిన ఋణాలపై అతిస్వల్పమైన వడ్డీరేట్లు ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ, ప్రణాళికా సంఘానికి, ఆర్థిక శాఖను సూచించిందని భారత ఆరోగ్యశాఖ మంత్రి డా సుశీలానయ్యర్ నేడు లోక్‌సభలో చెప్పారు

ఈ అంశంపై యిప్పుడు చర్చ జరుగుతున్నదంటూ త్వరలో ఏదో ఒక నిర్ణయం వెలువడగలదనే ఆశిస్తున్నానని గ్రామీణ నీటి సప్లయిని గురించి డా. ఎల్ ఎస్ సింగ్వీ (ఇండిపెం—రాజస్థాన్) జరుపుతోందిన చర్చకు సమాధానంయిస్తూ మంత్రి తెలిపారు. ప్రజలకు సంబంధించిన యీ సమస్యను విరక్తం చేస్తున్నందుకు అయిన ప్రభుత్వాన్ని విమర్శించారు.

మూడవ ప్రణాళికలో గ్రామీణ నీటి సప్లయికి కేటాయించిన రు 67 కోట్లను ప్రణాళికాకాలం ముగిసేలోగా ఖర్చు చేయటం జరుగుతుందని మంత్రి తెలియజేశారు

ఉపరాష్ట్రపతి ప్రసంగంపై చర్చ

రాజ్యసభలో 18 న శాస్త్రిచే సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ఉపరాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంటు ఉభయ సభలలో జరుగుతున్న చర్చకు 18 న రాజ్యసభలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, 19 న లోక్‌సభలో దేశీయాంగమంత్రి శ్రీ నందా సమాధానాలు ఇస్తారని తెలియవస్తున్నది.

ఈ లోగా రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులు చాలామంది తూర్పు పాకిస్తాన్ అల్లర్లవల్ల ఏర్పడిన పరిస్థితివిగూర్చి చర్చ జరిపించాలని కోరారు. ఇందుకు రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అల్వా సమాధానంయిస్తూ, మంగళవారం సాయంత్రం మంత్రిచెప్పే సమాధానం పరిశీలించి, అప్పుడు ఈ విషయంపై చర్చ జరిపించవలసినదిగూర్చి ఆలోచించ వచ్చునని, అవసరమైన అప్పుడు చర్చ జరిపించ వచ్చునని అన్నారు

ఇందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి అభ్యంతరం వుండదనుకుంటూనని అన్నారు.

ఉపాధ్యక్షురాలి అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామని మంత్రి శ్రీ సిన్హా అన్నారు.

క్రౌన్ టాకీసు — మద్రాసు లో
రోజూ 3 ఆటలు | శ్రీ శంకరా ఫిలింస్
పూజాఫలము
నాగేశ్వరరావు, సావిత్రి, జమున, విజయలక్ష్మి, రేలంగి మొదలగువారు నటించిన తెలుగుచిత్రం
దర్శకత్వం: సంగీతం:
వి. ఎస్. రెడ్డి * రాజేశ్వరరావు



బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ లార్డ్ క్రోమర్ ఫిబ్రవరి 6 వ తేదీన న్యూఢిల్లీలో భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకున్నారు.

మహారాష్ట్ర శాసనసభ:

యథార్థపరిస్థితుల దృష్ట్యా మద్యనిషేధం అమలు

రాజ్యాంగంలో పేర్కొన్న లక్ష్యసాధనకే కట్టుబడి ఉన్నట్లుగవర్నరుహామీ: అదనపురాబడిఖర్చువివరణ

బొంబాయి, ఫిబ్రవరి 13: రాజ్యాంగంలో ఉదహరించిన మద్యనిషేధ విధానానికి మహారాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కట్టుబడి వున్నదని గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ వ్యక్తపరిచారు. గత 14 ఏండ్లలోనూ అమలు జరిగిన తీరు చూడగా, ప్రమాదం వున్న విధానం సమస్త సంక్షేమానికి తీవ్రమయిన ప్రమాదాలను కలిగించగలదని ప్రభుత్వం గుర్తించినట్లుకూడా తెలియజేశారు. ఇంకా ఇలా అన్నారు

"సత్ఫాన్ని ఉల్లంఘించేవారికి జీవితపాత విమోక్షం మంజూరయిన మార్గాలు కల్పించడం ప్రభుత్వవిధానాల ఫలితంగా, ఎవరి క్షేమాన్ని కాంక్షించి ఈ మద్యనిషేధం అమలు జరుగుతున్నదో, వారి ఆరోగ్యం దొంగసారా, ప్రమాదకరమయిన మత్తు పదార్థాలు, మూలంగా దెబ్బతినడం వాంఛనీయం ఎన్నడూ కాదు. అందుకే ప్రభుత్వం ఇంకా గట్టిచర్యలు తీసుకుని ఈ విధానాన్ని పక్రమంగా అమలు జరిపించాలని మాన్తున్నది. యువజనులను ఈ మద్య నిషేధానుంచి కాపాడడం, పాతకాలపువారిని శిక్షించడంకంటె ముఖ్యమని ప్రభుత్వ అభిప్రాయం."

"దొంగసారా తయారిని, వ్యాపారాన్ని, పీలయినంత కఠినంగా అణచివేయాలని ప్రభుత్వం వుద్దేశిస్తున్నది. లోటుపాటుల ఇబ్బందులు అవధగా తీసుకుని వారిని వాతనంచేయడమేగాక, శిక్షనుంచి తప్పించుకోజూసే సంఘ వ్యతిరేక శక్తుల విజృంభణను ప్రభుత్వం సహించదు త్రాగుడును ప్రోత్సహించి ఆదనపు రాబడి పన్నేలా చూడాలని ప్రభుత్వం కోరుకోవడంలేదు. అల్కహాల్ తయారీ, అమ్మకం, దిగుమతి పన్నుమీద త్రాగుడుకు అలవడినవారిని విద్యావంతులనాలించి, వారి సంక్షేమానికై ఖర్చు చేయడం ప్రభుత్వ ఉద్దేశం."

"మైమరుపుతో చిరకాలంగా వుంటున్న పరిపాటు తగాదా పరిష్కారానికి సత్వర చర్యలు భారతప్రభుత్వం తీసుకుంటుందని ఆశిస్తున్నాము దీనిని ఇలా వదలివేయడం జాతికి క్షేమకరం కాదు. క్రిష్ణా-గోదావరికాలాల పంపిణీ విషయంలో నిరుడుమార్చిలో భారతప్రభుత్వం చేసిన మాచవలట్ల ఆందోళన వెల్లడిస్తున్నాము."

"రక్షణశాఖ తరఫున రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించిన ఆయుధ కర్మాగారాలలో పని ప్రారంభించాం. మంచి శిక్షణపొందిన పెక్కుమంది సివిల్ ఇంజనీర్లను ఈ ఫ్యాక్టరీకి నియమించాం. పని త్వరగానే సాగుతున్నది. ఈ కర్మాగారాలు రాష్ట్రానికి చాలా లాభం చేకూర్చగలవు. అదనంగా ఉపాధికల్పన, చిన్న అనుబంధ పరిశ్రమలవృద్ధి జరుగుతాయి"

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడు శాసనసభ కాంగ్రెసుపక్ష సమావేశంలో మాట్లాడుతూ "పేదమ్మల రాష్ట్రంగా" తమ రాష్ట్రాన్ని మార్చదలచలేదని చెప్పినట్లు తెలిసింది. గత 14 ఏండ్లలో 9 లక్షలమంది మద్యనిషేధచట్టం ఉల్లంఘన నేరాలకు అరెస్టయినారని, అందులో 4 లక్షలమంది శిక్షలు పడ్డవని వెల్లడించారు. ఈ రహస్య సమావేశంలో ప్రభుత్వ మాతవ మద్యనిషేధ విధానం మైమరుపుతో పరిపాటి తగాదా, కృష్ణా—గోదావరి జలాల పంపిణీ సమస్యల గురించి ముఖాముఖి చర్చించుకోగలుగుతుంగా చర్చలు సాగినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు. చాలమంది అనుబ ఈ మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరగా, ఇద్దరుమాత్రం యథాస్థితి కొనసాగాలని మాటాడారట.

ఉద్యోగాలలో ముందుకు బదిలీ పద్ధతి

అటార్నీ జనరల్ సలహా తీసుకుంటున్నారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఉద్యోగాలలో భర్తీ కావిటాటిని ముందుకు జరిపివేసే పద్ధతిపై అటార్నీ జనరల్ సలహాలేమిటో తెలుసుకుంటున్నట్లు లోకసభలో కేంద్ర మంత్రి శ్రీ పాటస్కర్ నేడు రాజ్యసభలో శ్రీ జార్జ్ వా ప్రశ్నకు సమాధానంయిస్తూ తెలియజేశారు.

ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధంఅని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అర్థంలేదు ప్రభుత్వం పరిశీలించింది అని శ్రీ జార్జ్ వా ప్రశ్నించారు

"ఇది క్లుప్తమైన సంగతి జటిలమైన సంగతి. అందుకే అటార్నీజనరల్ అభిప్రాయం తెలుసుకుంటున్నాము" అని శ్రీ పాటస్కర్ సమాధానం ఇచ్చారు.

ఎగుమతి సౌకర్యాలు

ఆరోపణలకు షా జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ఎగుమతి సౌకర్యాలు దుర్వినియోగం చేయబడుతున్నట్టు వచ్చిన ఆరోపణలలో అతిశయోక్తులు ఉన్నాయని అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ మహావీర్ షా నేడిక్కడ తమ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సభలో సంప్రతింపుల సంఘంలో వివరం చేసినట్లు తెలుస్తున్నది.

మొత్తం ఎగుమతుల్లో 80 శాతం ఎగుమతులకు ఎటువంటి సౌకర్యాలు యివ్వటం లేదని మిగా 20 శాతం ఎగుమతుల్లో కొన్నిటికిమట్టుకే సౌకర్యాలను అందజేస్తున్నామని శ్రీ షా తెల్పారు. ప్రభుత్వం తానిచ్చే ఎగుమతి సౌకర్యాలను దుర్వినియోగం చేయకుండా వాణిజ్యసంబంధమైన సరకులు మాత్రమే ఎగుమతిచేయబడేట్లు చూడటానికి అవసర చర్యలను తీసుకున్నదని ఆయన చెప్పారని తెలుస్తున్నది.

ప్రపంచంలో ఇంచుమించు అన్నిరాజ్యాలు ఎగుమతులను పెంచటానికి సౌకర్యాలను అందజేస్తున్నాయని, ప్రతిచోటా ఎగుమతులు, దిగుమతులు రెండింటిని ముడిపెడుతున్నారని ఆయన తెల్పారు.

1963 లో రు 791 కోట్ల ఖరీదైన ఎగుమతులు చేసినందుకు సభ్యులు మంత్రిత్వశాఖను అభినందించినట్లు తెలుస్తున్నది. ఇది అంతకుముందు సంవత్సరంకన్నా రు104 కోట్లు ఎక్కువ.

పెరుగుతున్న దిగుమతులకు డబ్బు చెల్లించుకోవటానికి ఎగుమతులను పెంచవలసిన అవసరకతున్నదని శ్రీ షా పొక్కిచెప్పాలించినట్లు తెలుస్తున్నది. వచ్చే 20ఏళ్లలో విదేశీవ్యాపారాన్నిజాతీయోత్పత్తిగా పరిగణించాలని, అన్నిదేశాలకన్నా భారత్‌లో తలసరి విదేశీ ద్రవ్యార్జన తక్కువగా ఉన్నదని ఆయన అన్నారు. ఎగుమతులపట్ల ఎక్కువ శ్రద్ధ చూపి, వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తూ తమ పరిస్థితిని దిద్దుకోవచ్చునని ఆయన చెప్పారు. తేయాకు, జనుము, పంచదార ఎగుమతులు పెంచే అవకాశాలు విస్తారంగా ఉన్నాయని ఆయన తెల్పారు

కొన్ని తూర్పుయూరోపియన్ రాజ్యాలు, ముఖ్యంగా రష్యా, భారత సరకులను తిరిగి ఎగుమతిచేస్తున్నట్టు కొంతమంది సభ్యులు భయాందోళనలు వెలిబుచ్చారు రష్యా కాని ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలుకాని భారతదేశపు సరకులను మరొక చోటికి ఎగుమతిచేయలేదని శ్రీ షా అండించినట్టు తెలుస్తున్నది.

పియస్‌పితో సోషలిస్టు పార్టీ ఏకీకరణ

డా. లోహియా సూచనకు జాతీయసంఘం ఆమోదం

లక్నో, ఫిబ్రవరి 14. సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీతో 'జాగు చేయకుండా' 'నిర్నిబంధంగా' ఏకం అయ్యే విషయంలో డా. రామ్‌మనోహర్ లోహియా యిచ్చిన సలహాను అఖిల భారత సోషలిస్టు పార్టీ జాతీయ సంఘం ఆమోదించింది.

ఈ రెండుపార్టీల ఏకీకరణ కార్యక్రమం వెంటనే ప్రారంభం కాగలదని, యీ ఏకీకరణ ఫలితంగా ఉద్భవించే కొత్తపార్టీ, ఈ విధానాన్ని, కార్యక్రమాన్ని రూపొందించగలదని జాతీయసంఘం వ్యక్తం చేసింది.

సోషలిస్టుపార్టీ జాతీయసంఘంలోని 25 గురు సభ్యుల్లోనూ 18 మంది నేటి సమావేశానికి హాజరైనారు.

రేపు ఢిల్లీలో సమావేశమవుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గానికి, తమ జాతీయసంఘ తీర్మానం ఏకలును అందజేయటంకోసం కేంద్ర పార్లమెంటరీలోన్లు కార్యదర్శి శ్రీ గౌరీశంకర్, రాత్రికి ఢిల్లీ వెళ్తున్నారు

ఈ రెండుపార్టీల ఏకీకరణ విషయంలో తదుపరిచర్యలు తీసుకొనేనిమిత్తం, జాతీయ సంఘం అయిదుగురు సభ్యులుగల ఒక ఉప సంఘాన్నిగూడా నియమించింది.

రష్యన్ ఉద్యోగికి అమెరికా ఆశ్రయం

విదేశాంగశాఖ - ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 15: జనీవా నిరాయుధీకరణసభకు వచ్చి తప్పించుకొని, అమెరికా ఆశ్రయాన్ని కోరిన సోవియట్ ఉద్యోగి శ్రీ యూరినోశంకోకు అమెరికా నిన్న ఆశ్రయాన్ని ఇచ్చింది.

సోవియట్ ప్రతినిధులు నిన్న శ్రీ వోశంకోను కలుసుకొని ఒకగంటలోపు అతనితో చర్చ చేశారు అప్పుడు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధిగూడా అక్కడ వున్నారు. ఆ చర్చలో శ్రీ వోశంకో అమెరికా ఆశ్రయాన్ని పొందదానికి తాను నిశ్చయించుకున్నట్లు స్పష్టం చేశారు. అప్పుడు ఆయనకు ఆ ఆశ్రయాన్ని ప్రసాదించినట్లు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఈ వ్యవహారంలో రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో, మాస్కోలో, తమ రాయబారి శ్రీ కోహ్లర్‌ను పిలిపించి వారా ఒకటిరెట్టేణ తెలియజేసినట్లుగూడా అమెరికా విదేశాంగశాఖ వారు తెలియజేశారు

శ్రీ వోశంకో ఇప్పుడు అమెరికాలో వున్నారు. ఇతని తాలూకు ఉదంతాన్ని పురస్కరించుకొని ఇప్పుడు రష్యా జనీవా సభనుంచి తన ప్రతినిధివర్గాన్ని ఉపసంహరించడానికి ఆలోచన చేస్తున్నట్లు మాస్కోనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. శ్రీ వోశంకో అంతర్జాతీయ పత్రికా ప్రతినిధి ఫిబ్రవరి 12 న రష్యా అమెరికాకు ఒక అధికారిణను పంపించిందని, ఈ వ్యవహారం చాలాదూరం పోతుందని అందులో అమెరికాను హెచ్చరించిందనిగూడా ఈ వార్తలు తెల్పుతున్నాయి.

అయితే జనీవానుంచి వస్తున్న వార్తలను బట్టి అక్కడి సోవియట్ ప్రతినిధి వర్గానికి ఇంకా ఈ ఉపసంహారాలని గురించిన ఆదేశాలు విడుదలకాలేదని తెలుస్తున్నది.

జనీవాలోవున్న రష్యా ప్రతినిధివర్గం అధికార వ్యాఖ్యాత శ్రీ రోషిన్ "మాకు ఈ వ్యవహారాన్ని గురించి ఏమీతెలియదు" అన్నారు

విమాన ప్రమాదంలో మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: తూర్పు ప్రాంతంలో జరిగిన విమానప్రమాదంలో ఫ్లయింగ్ ఆఫీసర్ బి. ప్రకాష్, శ్రీ సోహన్ లాల్, శ్రీ నీలగ్రా బహదూర్ మరణించారని రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది

బారిదగ్గర జంధులకు ఈ విషాదవార్త తెల్పబడిందని, ప్రమాదకారణాన్ని పరిశీలించటానికి దర్యాప్తుకు ఉత్తర్వు చేయబడిందని ప్రకటన తెల్పింది.

క్యూబాకు సరకులు చేరవేసే దేశాలకు సహాయం రద్దు

అమెరికా ప్రభుత్వం చర్య వివరాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 15: క్యూబాకుకాని క్యూబానుంచికాని ఓడలలోకాని, విమానాలలోకాని సరకులు చేరవేసే దేశాలకు అమెరికా పైన ఆర్థిక సహాయం నిలిపివేసేందుకు ఉద్దేశించిన ఒక చట్టం గత అర్ధరాత్రినుంచి అమలులోకి వచ్చింది.

విదేశాంగశాఖ ప్రతినిధి విలేకరులతో ముచ్చటిస్తూ గత డిశంబర్‌లో విదేశ సహాయ చట్టాన్ని కాంగ్రెస్‌ఆమోదించినమీదట కొత్త నిబంధనలు గురించి, అమెరికా సహాయం పొందుతున్న సమస్త దేశాలకూ తెలియవరచినట్లు వెల్లడించారు.

ఏయే దేశాలకు అమెరికా నిర్ణయం వర్తించేగురించి ఆయన వివరించలేదు.

అమెరికా భద్రతకు అవసరమని అంచనా వచ్చినలో పరిమిత సహాయం చెయ్యడానికి పైచట్టంలో అవకాశం వున్నది.

క్యూబాను సరకుల రవాణాపైకల అంక్షలను స్పెయిన్ పాటించగలదనే ఆశాభావాన్ని అమెరికన్ అధికారులు వ్యక్తం చేశారు

నేపాల్‌లో పరిశ్రమలు

భారత్ పారిశ్రామికుల సహాయం: షా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14. నేపాల్‌లో భారతదేశపు ప్రైవేటు పెట్టుబడులతో బట్టలమిల్లు, వేతప్యాక్టరీ, కాగితంమిల్లు, కలప కర్మాగారం, లఘు ఇంజనీరింగు పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ షా నేడు లోకసభలో వెల్లడిచేశారు.

ప్రైవేటు పెట్టుబడిలంటే భారతదేశంతో సహా అన్ని వర్ధమాన దేశాలలోను అపనమ్మకాలు వుండగా, భారతప్రభుత్వం ఇక్కడ ఇట్టి ప్రోత్సాహం కల్పిస్తూవుండటం దారితప్పి నడవడంగాలేదా? అని శ్రీ నాథ్ పాయ్ అడిగారు.

అటువంటి అనుమానాలేమీ ఇక్కడలేవని శ్రీ షా సమాధానం చెప్పారు.

ఆహ్లాదకరమైన చల్లని తాజాతనానికి
కోల్గేట్ మెంథాలేటెడ్ షేవింగ్ క్రీంతో
నిత్యం గడ్డం గీసుకొనండి!

మంచి హోదాకూ, హుందాతనానికీ, కోల్గేట్ మెంథాలేటెడ్ షేవింగ్ క్రీం వింత శోభ సమకూరుస్తుంది.
మెంథాల్ కలియడం మూలంగా, కోల్గేట్ మొక్క దళ్లని మిగాడలాంటి మరుగు, గడ్డాన్ని మెత్తగాచేసి, నున్నగా గడ్డంగీసుకోవడానికి అనువుగా కర్మాన్ని సిద్ధపరుస్తుంది.
కేవలం కోల్గేట్ మాత్రమే. ఆహ్లాదకరమైన, చల్లని, తాజాతనాన్నీ, నున్నని గడ్డాన్ని మీకు యివ్వగలదు.
మరింత సౌకర్యం కోసం— గడ్డంగీసుకొనడంలో రాయితుకు కోల్గేట్ షేవింగ్ స్టిక్ ప్రత్యామ్నాయంకలదు.



ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కలకత్తా-11
డిస్ట్రిబ్యూటర్లు ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్లు, 26, ఎ(అబాలు)టెట్ వీధి, మద్రాసు-1. తంతి ORDIST, ఫోను: 23615 & 23444.
బ్రాంచీలు మహాత్మాగాంధీ రోడ్, ఎర్నాకులం-6. తంతి ORDIST & 143, నార్తు అవెనూం వీధి, మధురై-1. ఫోను. ORDIST.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7. Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad. 42703

రెండునెలల్లో సంతానం సంఘం తుదినివేదిక

ప్రభుత్వోద్యోగులు రాజకీయవేత్తలకు భిన్నపద్ధతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: అవినీతి నిర్మూలనకు సంబంధించిన సంతానంసంఘం తన తుది నివేదికలో రాజకీయ, పరిపాలనారంగాలలో అవినీతిని తొగించటానికి చేర్చేరు విధానాలు అవసరమని సూచిస్తుందని భావిస్తున్నారు

సంఘం రాజకీయ అవినీతిని, ప్రభుత్వోద్యోగులలోఉన్న అవినీతిని ఒకేసమస్యగా భావించటానికి వ్యతిరేకతను కలిగి ఉన్నట్టు తెలుస్తున్నది.

సంతానంసంఘం తుదినివేదికను రెండునెలలలోగా సమర్పిస్తుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇంతవరకు సంఘం ప్రభుత్వానికి అయిదు తాత్కాలిక నివేదికలను సమర్పించింది. అందులో ఒక నివేదికపైన మాచవలసకారం ప్రభుత్వం కేంద్ర విధానంగాన్ని ఏర్పాటు చేసింది.

రాజకీయ అవినీతి క్రింద కేంద్రం, రాష్ట్రాలలోని మంత్రులు, రాజకీయ, పక్షాల నాయకుల అవినీతికార్యకలాపాలను సంఘం చేస్తున్నట్టు తెలుస్తున్నది. కాంగ్రెసుపార్టీ, ప్రతిపక్షాలకు చెందిన రాజకీయనాయకుల మధ్య సంఘం ఎటువంటి తేడాను ఉంచటంలేదు.

సంఘం తుదినివేదిక లంచాలు యివ్వటం, స్వీకరించటం అవినీతికార్యమని భావించే సాంఘిక వాతావరణాన్ని సృష్టించవలసిన అవసరాన్ని వొక్కి వక్కాణిస్తుందని భావిస్తున్నారు. (ఐ. పి. ఐ.)